విద్యార్థుల త్యాగాలతోనే..

తెలంగాణ

- ప్రజా కవి గద్దర్
- అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే స్వేచ్ఛా స్వాతంత్ర్యంతో బతుకుతున్నాం: ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- సావిత్రిబాయిపూలే 187వ జయంతి సందర్భంగా పీయూలో మహనీయుల సభ

3



సభలో పాట పాడుతున్న గద్దర్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్
20
గురువారం 4 జనవరి 2018

ఉష్ణోగ్రత। గరిష్ఠం 31.1 । కనిష్ఠం 18.9

- జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలు మూత
- ఉపాధ్యాయులు రాక అవతలిగడ్డ తండా ప్రాథమిక పాఠశాలను మూసేసిన అధికారులు
- ఊట్కూర్ మండలం నక్కరామయ్య కాలనీలో ప్రారంభం కాకముందే..
- మిడ్జిల్ మండలం తుల్జానాయక్ తండాలో ఉపాధ్యాయురాలు రాక..
- కృష్ణ మండలం టై రోడ్డు వద్ద అద్దె చెల్లించక..

ఆంధ్రజ్యోతి విజిట్

మూతబడి

10,11

సర్కారు బడులు మూతపడుతున్నాయి. ఉచిత విద్య పేద విద్యార్థులకు దూరమౌతోంది. డ్రాపౌట్స్ పెరగడం, ఉపాధ్యాయులు లేకపోవడంతో స్కూళ్లను మూసేసి, సమీపంలోని బడుల్లో కలుపుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు విద్యార్థులు తిరిగి మరో చోట చేరుతుండగా, ఇంకొందరు మధ్యలోనే మానేస్తున్నారు. గండీడ్ మండలంలో ఈ ఒక్క ఏడాదే ఏడు తండాల పాఠశాలలు మూత పడడం గమనార్హం. ఇద్దరే విద్యార్థులు ఉండడంతో జడ్చర్ల మండలం కోడుపర్తి ప్రాథమిక పాఠశాల, ఉపాధ్యాయుడు లేకపోవడంతో దామరగిద్ద మండలం సార్లగడ్డ తండా ప్రాథమిక పాఠశాలను రెండేళ్ల కిందట మూసేశారు. మూతపడ్డ పాఠశాలలపై 'ఆంధ్రజ్యోతి' విజిట్ కథనం..

- నెట్‌వర్క్





1) నారాయణపేట పట్టణం బాపూనగర్‌లో మూతపడిన పాఠశాల
2) మూతపడిన నారాయణపేట శాంతినగర్ పాఠశాలలో కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రం

మానవీయం

నాన్నా.. నిన్నుచూడాలి



అనారోగ్యంతో ఉన్న బాలుడు వంశీ

- తండ్రిపై నాలుగేళ్ల కొడుకు బెంగ
- పుట్టుకతోనే అనారోగ్యంతో పెరుగుతున్న అస్వస్థత
- భర్త మరో అమ్మాయితో వెళ్లిపోయాడని భార్యకు అనుమానం?
- ఒక్కసారి కుమారుడికి కనిపించాలని వేడుకోలు
- తండ్రీ కొడుకుల ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్
- వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గోపాల్‌పై కిడ్నాప్ కేసు

19



చిన్నకొడుకుతో తల్లి శిరీష



తండ్రి గోపాల్

కొడుకంటే నాన్నకు ఎనలేని ప్రేమ.. నాన్నంటే కొడుకుకు వల్లమాలిన అభిమానం.. ఆ తండ్రీ కొడులదీ అదే సంబంధం.. నాలుగేళ్ల వయసున్న ఆ కొడుకే లోకంగా తండ్రి ఉండేవాడు.. తండ్రి ఇంటి నుంచి బయటికి వెళ్తుంటే ఆ చిన్నారి గొల్లుమనేవాడు.. అప్పుడు ఆ పసివాడి కళ్లలో కన్నీళ్లు చూసి అతను కరిగిపోయేవాడు.. పరుగున వచ్చి ఎత్తుకుని, హత్తుకునేవాడు.. కన్నీళ్లు తుడిచి ప్రేమ ముద్దులు కురిపించేవాడు.. నాన్న స్పర్శతో ఆ చిన్నారి మోములో బోసి నవ్వులు విరబూసేవి.. కానీ నెలన్నరగా తండ్రి కనిపించకపోవడంతో కొడుకు బెంగపెట్టుకున్నాడు.. నాన్న కావాలని మారాం చేస్తున్నాడు.. పుట్టకతోనే అనారోగ్యానికి గురవడంతో పాటు ఇప్పుడు తండ్రి లేని గుబులు తోడవడంతో మరింత అస్వస్థతకు గురవుతున్నాడు.. ఒక్కసారి వచ్చి కొడుకును చూడాలని, ఆ పసివాడిలో గూడుకట్టుకున్న గుబులు తీర్చాలని ఆ తల్లి కన్నీళ్లతో భర్తను వేడుకుంటోంది..

- మహబూబ్‌నగర్

అంగన్ వాడీలో ఇంగ్లీష్ మీడియం

- ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేయాలని పిలుపు

3



ఇంగ్లీష్ మీడియాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్

సామాజిక సమాహారం

ప్రబోధ పటహం

నాకు నచ్చిన పుస్తకం

రచన : డాక్టర్ కపిలవాయి లింగమూర్తి

శతాధిక గ్రంధకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ కపిలవాయి లింగమూర్తి రచించిన 'ప్రబోధ పటహం' సామాజిక కోణాన్ని స్ఫురిస్తుంది. ఇటీవల నేను చదివిన ప్రేరణ నిచ్చే గేయ కావ్యమిది. 50 ఖండికలతో కూడిన ఈ పుస్తకం నవసమాజ నిర్మాణానికి పునాదిలాంటిది. పటహం అంటే తప్పెట, ప్రబోధం అంటే ఎరుకపరుచడం. అంటే విషయాన్ని తప్పెట కొట్టి మరీ తెలియజెప్పడమన్నమాట. సామాజిక గేయాలతో కూడిన ఈ ఖండకావ్యంలో దేశమాత స్తుతితో ఆరంభమైన గేయాలు, స్వాతంత్ర్య సమరయోధులైన గాంధీజీ, నెహ్రూలాంటి వారిని వర్ణించి మనలోన దేశభక్తిని రగిలిస్తాయి. తెలంగాణ వైభవాన్ని, తెలుగు పౌరుషాన్ని తెలుగు వనితలను వర్ణిస్తూ గేయాలున్నాయి. శ్రామికుల గూర్చి, పట్నాలకు, పల్లెలకు తేడాను వివరించారు. ప్లాస్టిక్‌ను వాడవద్దని, వృక్షాలను రక్షించాలని హితవు పలికారు. మద్యం, గుట్కా, పొగ చుట్టలు యముడికి చుట్టాలని సున్నితంగా హెచ్చరించారు. ప్రజా శ్రేయస్సు కోసం తగు మార్గాలను చూపించడం గొప్పవిషయం . శ్రేయోదాయకమైన ఈ కవితా ఖండికలు నాకేకాదు నేటి తరం వారికి స్ఫూర్తి దాయకమవుతాయనేది నా భావన.

- యెన్నం రుక్మాంగదరెడ్డి, విశ్రాంత ఆచార్యుడు, కవి





సాహిత్య సేవలో..

స్వరలహరి

సాహితీ, సాంస్కృతిక రంగాల మేలు కలయికగా ముందుకు సాగుతోంది స్వరలహరి కల్చరల్ అకాడమీ. సామాజిక రుగ్మతలను కళల ద్వారా రూపు మాపాలని, జానపద కళలను రక్షించాలనే ఉన్నత ఆశయంలోంచి, ఆలోచనల్లోంచి 'స్వరలహరి కల్చరల్ అకాడమీ' ఉదయించింది. మేకల శ్రీనివాస్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా 1992లో రూపుదిద్దుకున్నది. మేకల శ్రీనివాస్, వినయ్‌కుమార్, సురేంద్రరావు, ప్రకాష్ ఇప్పటివరకు అధ్యక్షులుగా కొనసాగారు. ప్రస్తుతం నాయిని భాగన్నగౌడ్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

● పాలమూరు


1996లో స్వరలహరి(కవి సమ్మేళనం)గంగాపురం హనుమాశర్మతో...

- 1992 కల్చరల్ అకాడమీకి శ్రీకారం
- సమాజ రుగ్మతలపై కళారూప ఉద్యమం
- వర్ధమాన కళాకారులు, కవులకు ప్రోత్సాహం
- అధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం
- 25 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రస్థానం


సంస్థ వార్షికోత్సవంలో పాల్గొన్న సినీనటుడు జె.వి సోమయాజులు

పాలమూరు : స్వరలహరి కల్చరల్ అకాడమీ సమాజహితమే లక్ష్యంగా, సాహితీ, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేస్తోంది. పాతికేళ్లుగా సంస్థ ఆధ్వర్యంలో పలు సాహితీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రశంసలందుకుంటోంది. ఎందరో యువ కవులను, వర్ధమాన కళాకారులను కల్చరల్ అకాడమీ సమాజానికి పరిచయం చేస్తోంది. సారానిషేధం, అక్షరకిరణం, జానపద పాటల పోటీలు, సంక్రాంతి సంబురాలు, భజన పోటీలు నిర్వహిస్తూ కళా, సాహితీ రంగాల అభివృద్ధికి కృషి చేస్తోంది. నృత్యంలో ఉచితంగా శిక్షణ నిస్తూ సంస్కృతి సంప్రదాయాలపై నేటి యువతరానికి అవగాహన కల్పిస్తోంది. వీటితో పాటు సందర్భానుసారం కవి సమ్మేళనాలు, పాటలు, చిత్రలేఖనం, తదితర అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తోంది. పలు అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

అకాడమీ నుంచి పరిచయమైన కళాకారులు

వందన 'మాటీవి - రేలా రేలారే', వీరేష్ 'దూరదర్శన్ - నవ్వు నవ్వించు', మాటీవీ - రేలారేలారే', 'ఈటీవీ - పేరడీ సాంగ్స్, సినిమాల్లో నేపథ్య గానం, మొదటి సినిమా, అందగాడు, ఎ.జంగిరెడ్డి(అంతర్జాతీయ జానపద గాయకుడు), డీకే అంజనేయులు స్వరలహరి ద్వారా సమాజానికి పరిచయమయ్యారు. వివిధ మాధ్యమాల్లో ప్రతిభ చూపిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగారు. మరెందరో కళాకారులు అకాడమీ చేపడ్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటున్నారు.

సామాజిక, ధార్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం



స్వరలహరి కల్చరల్ అకాడమీ ఎన్నో సామా జిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మద్యపాన నిషేధం, జోగినీ వ్యవస్థ నిర్మూ లన, ఎయిడ్స్ నివారణ, అవగాహన తది తర కార్యక్రమాల్లో సంస్థ భాగస్వామ్య మయ్యింది. ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా 16 నెలల పాటు కీర్తన కౌముది కార్యక్రమాన్ని నిర్వహించాం. సంకీర్తనాచార్యుల సాహిత్యాన్ని అందరికీ తెలిసేలా పలు కార్యక్రమాలు నిర్వహించాం. విద్యార్థులకు భజన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నాం. చిన్నారులకు సంగీతంలో శిక్షణ ఇచ్చి ప్రదర్శనలు ఇప్పించాం.

- నాయిని భాగన్నగౌడ్, స్వరలహరి కల్చరల్ అకాడమీ అధ్యక్షుడు

25 ఏళ్ల ప్రస్థానం



రెండున్నర దశాబ్దాలుగా సాహిత్య సాంస్కృతిక రంగాలలో స్వర లహరి చేస్తున్న సేవ నిరుప మానమైనది. జిల్లా స్థాయిలో ఎన్నో కొత్త కార్యక్రమాలకు తెర తీసిన చరిత్ర అకాడమీది. ఏ కార్యక్రమం చేసినా అంకితబావంతో, ఆదర్శంగా, అపూర్వంగా సమాజాన్ని చైతన్య పరచడమే స్వరలహరి ప్రత్యేకత. సంస్థ రజతోత్సవ సందర్భంగా హార్థిక శుభాభివందనలు.

- పల్లెర్ల రాంమోహన్‌రావు, ఉపాధ్యాయుడు

కళాకారుల పరిచయం



పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సరైన ప్రోత్సాహం లేక మరుగున పడిన కళాకారులను గుర్తించి సమాజానికి పరిచయం చేస్తున్నాం. గత 25 ఏళ్లలో ఎంతోమంది ఉత్తమ కళాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం అందిస్తూ, ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నాం.

- మేకల శ్రీనివాస్, కార్యదర్శి

జానపద కళలను కాపాడుతున్నం



జానపద కళలు అందరించి పోకుండా వాటిని కాపాడాలనే ఉద్దేశంతో ఎంతో మంది యువకవులను సమాజం ముందుకు తీసుకువచ్చేందుకు వేసవి శిక్షణ శిభిరాలను ఏర్పాటు చేసినం. జానపద కళలపై యువతకు అవగాహన కల్పించినం.

- డీకే అంజనేయులు, అకాడమీ సభ్యుడు

స్వరలహరి నుంచే పరిచయం



నాలాంటి ఎంతోమంది కళాకారులను స్వరలహరి కల్చరల్ అకాడమీ సమాజానికి పరిచయం చేసింది. సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎంతో మంది యువ కళకారులను ప్రోత్సహిస్తూ వినూత్న ప్రయోగాలతో ముందుకు సాగుతున్నాం.

- గంగాపురం పవన్‌కుమార్‌శర్మ, అకాడమీ సభ్యుడు

నేను రాసిన కవిత

వెలగాలి.. నూరేళ్లు నిండుగా..



వచ్చిందోయ్ వచ్చింది నూతన సంవత్సరం
అదే దేదీప్య మానమైన కాంతి వత్సరం
కొత్త పెళ్ళికూతురిలా ముస్తాబై రాజహంసలా
ఎగురుతూ మన ముంగిట వాలింది
కొంగ్రొత్త ఆశలను చిగురింపచేయడానికి
మన కలలను పండించడానికి
విచ్చేసిన నూతన
సంవత్సరానికి
స్వాగతం అఖండ స్వాగతం
కాలానికి గమ్యం లేదు,
గమ్యమైనది కాలం కాదు
వెర్రివేషాలతో, వెకిలి చేష్టలతో,
విందులతో, పొందులతో
వికృతపు నాట్యాలతో చిందులేయటం
కాదోయ్ నూతన సంవత్సరమంటే!
షాంపైన్ స్నానాలతో,
మద్యం మత్తులో చిత్తై కట్టుబాట్లని,
కాలాన్ని కాలదన్నడం
కాదోయ్ నూతన సంవత్సరమంటే !
వినయంతో విద్యను సాధించినపుడు
సుగుణంతో రూపాన్ని ధరించినపుడు
ఆర్జించిన ధనం సద్వినియోగం అయినపుడు
శౌర్యమనే ఆయుధంతో అవినీతిని తుడిచినపుడు
ఆకలిని తీర్చే సమాజం అవతరించినపుడు
పరోపకారంతో జీవితాలను నిలబెట్టాలనే
లక్ష్యాలను సాధించి చూపించినపుడు పొందే
ఆనంద సమయమేనోయ్ నూతన సంవత్సరమంటే
మంచి పనులకు శ్రీకారం, సత్ఫలితాలకు సాకారం
విశాల దృక్పథంతో సామాజిక సేవలతో
మన జీవితాలను సార్థకం చేసికొనే భవిష్య వేదికనే
ఈ నూతన సంవత్సరం
ఈ కొత్త సంవత్సరం జగమంతా సంబరం
కలిసివుందాం మనమందరం
అదే 2018 సంవత్సరపు ప్రపంచపు పండుగ
మనం వెలగాలి నూరేళ్లు నిండుగ


వీణా రవికుమార్, తెలుగు ఉపన్యాసకులు
సాన్వి జూనియర్ కళాశాల, 9160354300

ప్రజల మనిషి పాగ పుల్లారెడ్డి

కొత్త పుస్తకం

రచయిత : భీంపల్లి శ్రీకాంత్

జనమెరిగిన మహనీయుడు పాగ పుల్లారెడ్డి. నిజాం వ్యతిరేక పోరాటంలో భాగంగా భాగ్య నగర్ రేడియోను నడిపిన సమరయోధుడు. జిల్లా ప్రాజెక్టులకు రూపకల్పన చేయించిన మేధావి. గద్వాల పట్టణంలో రెండు సార్లు తెలుగు సాంస్కృతిక సభలను నిర్వహించిన కళాభిమాని. బాలభవన్ ను నెలకొల్పి ఎందరో కళాకారులను తీర్చిదిద్దిన ప్రతిభాశాలి. గద్వాల ప్రాంతానికే గాక రాష్ట్ర రాజకీయాల్లో ఆయనది చెరగని అధ్యాయం. ఆదర్శవంతమైన ఆయన జీవిత చరిత్రను రచయిత భీంపల్లి శ్రీకాంత్ మనసు పెట్టి అక్షరీకరించారు. ఇటీవల రాష్ట్ర రాజధానిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్


సెంటర్‌లో ఆటలు ఆడుతున్న చిన్నారులతో ఎమ్మెల్యే, కలెక్టర్

అంగన్ వాడీలో ఇంగ్లీష్ మీడియం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 3: మహబూబ్‌నగర్ మండలం దొడ్డలోనిపల్లి గ్రామ పంచాయతీ గోపన్‌గడ్డ తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సెంటర్‌లో ఇంగ్లీష్ మీడియాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అంగన్ వాడీల్లో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఏ కొత్త కార్యక్రమం అయిన జిల్లా నుంచి ప్రారంభిస్తున్నందుకు కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆలోచన బాగుందని కితాబు ఇచ్చారు. ఈ రోజుల్లో ఇంగ్లీష్ మీడియం కూడా ముఖ్యమేనన్నారు. అందుకే అంగన్ వాడీ సెంటర్లలో బోధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సెంటర్లకు తల్లిదండ్రులు పిల్లలను పంపిం చాలని, వీటి వల్ల పిల్లలను ప్రైవేట్ బడులకు పంపే ఖర్చు తగ్గుతుందని అన్నారు. తండా పిల్లలు బాగా చదివి వృద్ధిలోకి రావాలన్నారు. ఎర్ర సత్యం కాలనీలో ప్రజలు నీళ్లకు ఇబ్బందులు పడేవారని, ఇక్కడ సుమారు 15 బోర్లు వేయడం జరిగిందని చెప్పారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా రూ.2 కోట్లతో ట్యాంకును కూడా నిర్మిస్తా మన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తల్లి దండ్రులు పిల్లలను అంగన్‌వాడీ సెంటర్‌కు పంపించాలని కోరారు. తల్లిదండ్రుల ఆసక్తిని గమనించి అంగన్ వాడీల్లో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేస్తా మన్నారు. ఈ సెంటర్ ప్రయోగాత్మకంగా మెరుగుపడాలంటే టీచర్, ఆయా, పిల్లల తల్లి దండ్రుల ప్రోత్సాహం ఉండాలన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ శంకరచారి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఉపకార వేతనాల దరఖాస్తుల కోసం

వెబ్‌సైట్ ప్రారంభం

» ఇతర రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి: గిరిజన అధికారి

భగీరథకాలనీ, జనవరి 3: ఇతర రాష్ట్రాలలో చదువుతున్న జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు 2017-18 సంవత్సరం ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఇ-పాస్ వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి డాక్టర్ ఎం.దిలీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర రాష్ట్రాలలో ఐఐటీఎస్, ఎన్ ఐటీఎస్, ఐఐఐటీఎస్, ఐఐఎంఎస్ చదువుతున్న అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు ఉపకార వేతనం కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు, రెన్యూవల్ చేసుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల కోసం వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు

» ఉన్నత చదువు, ఉద్యోగాల్లో ఎన్నో అవకాశాలు
» డీఆర్‌ఓ కోట్ల వెంకటేశ్వర్లు
» జిల్లా స్థాయి పోటీలకు స్పందన

మహబూబ్‌నగర్ క్రీడలు, జనవరి 3: క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు అన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు. జిల్లాలోని 14 బీసీ హాస్టళ్ల 28 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి డీఆర్‌ఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కబడ్డీ, ఖో-ఖో, రన్నింగ్, షాట్‌పుట్ పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నత చదువుల కోసం క్రీడల కోట కింద రిజర్వేషన్ అవకాశం ఉంటుందన్నారు. ఉద్యోగాల్లోనూ ఉపయోగపడతాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలని సూచించారు. ఇలాంటి పోటీల వల్ల క్రీడాకారుల ప్రతిభ వెలుగుచూస్తుందన్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి విద్యాసాగర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారులు కృష్ణమాచారి, నిర్మలదేవి, కళాశాల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాలుర జూనియర్ కళాశాల పీడీ పాపిరెడ్డి, పీఈటీ నిరంజన్ రావు, రమేష్, మెరి పోటీలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో వార్డెన్లు యాదయ్య, సంజీవులు, శ్రీధర్‌జీ, నర్సింహులు, నాగలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

● గెలుపొందిన క్రీడాకారులకు రాత్రి జరిగిన కార్యక్రమంలో డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు బహుమతులను అందించారు.


కబడ్డీ ఆడుతున్న ధర్మాపూర్, యన్మనగండ్ల బాలికల జట్లు


కబడ్డీ ఆడుతున్న మహబూబ్‌నగర్, సీసీకుంట జట్లు

విజేతలు

ఖోఖో బాలురు:
మొదటి బహుమతి-గండీడ్ హాస్టల్
ద్వితీయ బహుమతి-కోస్గి హాస్టల్

ఖోఖో బాలికలు:
మొదటి బహుమతి-మహబూబ్‌నగర్
ద్వితీయ బహుమతి-ధర్మాపూర్

కబడ్డీ బాలికలు:
మొదటి బహుమతి-మద్దూర్
ద్వితీయ బహుమతి-ధర్మాపూర్

కబడ్డీ బాలురు:
మొదటి బహుమతి-పూడూర్ హాస్టల్
ద్వితీయ బహుమతి-సీసీకుంట హాస్టల్

స్కిప్పింగ్ బాలికలు:
శారద-మొదటి బహుమతి, మహబూబ్‌నగర్
స్వాతి-ద్వితీయ బహుమతి, మ.నగర్
రాధిక - తృతీయ బహుమతి, నారాయణపేట

100 మీటర్ల రన్నింగ్ బాలురు:
వి.వెంకటేష్-మొదటి బహుమతి, పేరూర్ హాస్టల్
ఆర్.సతీష్- ద్వితీయ బహుమతి జడ్చర్ల
కె.గజేంద్ర- తృతీయ బహుమతి గండీడ్

100 మీటర్ల రన్నింగ్ బాలికలు:
లక్ష్మి-మొదటి బహుమతి, మద్దూర్
చంద్రమౌళీశ్వరి-ద్వితీయ బహుమతి, యన్మన్ గండ్ల
రాధిక- తృతీయ బహుమతి, నారాయణపేట

విద్యార్థుల త్యాగాలతోనే తెలంగాణ





సభలో మాట్లాడుతున్న పీయూ వీసీ రాజారత్నం, మాట్లాడుతున్న ప్రొఫెసర్ సుజాత

పాలమూరు యూనివర్సిటీ, జనవరి 3: విద్యార్థుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ప్రజాకవి గద్దర్ అన్నారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీలోని వికాస ప్రాంగణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 187వ జయంతి సందర్భంగా మహనీయుల సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు గద్దర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సావిత్రిబాయిపూలే, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు అసంతృప్తికి గురికావొద్దన్నారు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని చెప్పారు. ఉద్యోగం రాకపోతే కూలీ అయినా చేసుకొని బతకాలి కానీ, ఆత్మహత్యలు చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కులం, మతం, వర్గం లేకుండా అందరికీ ఉచిత విద్యను అందించాలన్నారు. విద్యతో పాటు ఉచిత వైద్యం కూడా అందించాలన్నారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాలు ఒక నిచ్చెన లా ఉన్నారని, వారందరు ఏకమై జనాభాలో మూడు శాతం ఉన్న అగ్రవర్ణాలపై తిరగబడితేనే సమానత్వం వస్తుందన్నారు. గత 300ల ఏళ్ల కిందట ఉన్న అంటరానితనం నేటికీ ఎలా కొనసాగుతుందో ఆటపాటల ద్వారా వివరించారు. జోహారులు, పొడుస్తున్న పొద్దు మీద తదితర పాటలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి సేవలను కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే మనమందరం స్వేచ్ఛా స్వాతంత్ర్యంతో జీవిస్తున్నామని అన్నారు. తర్వాత పీయూ వీసీ రాజారత్నం, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత మాట్లాడారు. సభలో రిజిస్ట్రార్ ఐ.పాండు రంగారెడ్డి, ప్రత్యేక అధికారి మధుసూదన్ రెడ్డి, పరీక్షల నిర్వాహణ అధికారి గిరిజా మంగతాయారు, అధ్యాపకులు ప్రొఫెసర్ గూడూరు మనోజ, టీఆర్‌ఎస్ నాయకులు బెక్కెం జనార్దన్ రెడ్డి, ఇంతియాజ్, ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.రాము, బీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బండి పృథ్వీరాజ్, ఎస్‌ఎఫ్‌ఐ పీయూ ఇన్‌చార్జి ఆంజనేయులు, గిరిజన సంఘం విద్యార్థి నాయకుడు వెంకటేష్‌నాయక్, టీఆర్‌ఎస్ విద్యార్థి నాయకుడు నవీన్ రాజ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ సిటీ

స్త్రీకి స్వేచ్ఛ కావాలి

● ఐద్వా జిల్లా నాయకురాలు అరుణ

పాలమూరు, జనవరి 3 : స్త్రీకి సమాజంలో స్వేచ్ఛ కావాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.అరుణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయిపూలె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అనంతరం వారు మాట్లాడారు.కార్యక్రమంలో సుశీల, వెంకటమ్మ, పద్మ, గౌషియా, పార్వతమ్మ, రాము, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలో బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతిని చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఎంసీఏ
బాలాజీ	2 కంట్రీస్
వెంకటాద్రి	ఒక్క క్షణం
వెంకటేశ్వర గోల్డ్	హలో
మహేశ్వరి	సాగర కన్యలు
శ్రీకృష్ణ	టైగర్ జిందాహై

కూరగాయల ధరలు



టమాట	8	క్యాప్సికమ్	50
వంకాయ	20	దొండకాయ	34
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బిర్నీస్	50
బెండ	40	బీట్‌రూట్	40
బీరకాయ	50	చామగడ్డ	40
కాకరకాయ	40	ఆలుగడ్డ	16
చౌళకాయ	40	కీరదోస	30
క్యాబేజి	30	ఉల్లిగడ్డ	40
క్యారెట్	50	చింతకాయ	40

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

పోలీస్ అధికారుల నెంబర్లు

డీఎస్పీ	9440795719
రూరల్ సీఐ	9440795705
షాX టౌనX సీఐ	9440795706
టూటౌనX సీఐ	9440795707
ట్రాఫిక్ సీఐ	9440795717
రూరల్ ఎస్సై	9440795708
షాX టౌనX ఎస్సై	9440795704
టూటౌనX ఎస్సై	9493548986
రైల్వే ఎస్సై	9440627522

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ	99859 21377
విద్యావిభాగం, క్రీడలు	94411 41359
విద్యుత్, వ్యవసాయం	94407 19916
వైద్యవిభాగం	98858 87348
కలెక్టరేట్	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ	94417 40122
భగీరథకాలనీ	94942 70180
పాలమూరు యూనివర్సిటీ	81067 53804

ప్రాశ్చాత్యభాష మోజు వీడి

తెలుగుపై పట్టు సాధించాలి

- దేశభాషలందు తెలుగులెస్స
- యూఎస్‌ఏలోని సృజనరంజని పత్రికా సంపాదకుడు మృత్యుంజయుడు
- వాసవీ డిగ్రీ కళాశాలలో అట్టహాసంగా సాగిన తెలుగు సాహిత్య సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 3: విద్యార్థి దశ నుంచే తెలుగులో ప్రావీణ్యం సాధించాలని, తెలుగుభాష ఎంతో మధురమైనదని అమెరికాలో ప్రచురితమవుతున్న తెలుగు పత్రిక సృజనరంజని సంపాదకుడు మృత్యుంజయుడు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ డిగ్రీ కళాశాలలో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రాశ్చాత్య భాషపై మోజు వీడి తెలుగుభాష అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశభాషలందు తెలుగులెస్స అని, తెలుగు భాషకు యనలేని గుర్తింపు ఉందన్నారు. ప్రముఖ కవి డా. పొద్దుటూరి ఎల్లారెడ్డి మాట్లాడుతూ మమ్మి, డాడీలను మరిచి అమ్మ, నాన్న అనే అప్యాయమైన పదాలను తల్లిదండ్రులు పిల్లలకు నేర్పించాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య మాట్లాడుతూ సాహిత్యంలో ప్రావీణ్యత సాధించుకుంటే ఎక్కడైనా మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రముఖ న్యాయవాది వి.మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తెలుగుపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. సదస్సులో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ కె.రజినికాంతX, ప్రిన్సిపాల్ కొండాస్వామి, తెలుగు ఉపన్యాసకులు సక్కుబాయి, శ్యామల, హిమబిందు, శకుంతల, శమంత, నర్సింహ్మారెడ్డి, బాల్‌రెడ్డి, సురేఖరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి'

పాలమూరు, జనవరి 3: తెలుగు సాహిత్యాన్ని నిరంతరం అధ్యయనం చేయాలని సృజన రంజని పత్రికా సంపాదకులు తాటిపాముల మృత్యుంజయుడు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సావిత్రిబాయిపూలే జయంతి, ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులందరు రోజుకో పద్యాన్ని నేర్చుకోవాలన్నారు. తెలుగు భాషను తెలుగు సాహిత్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు పాటు పడాలని పిలుపునిచ్చారు. కవి పొద్దుటూరి ఎల్లారెడ్డి మాట్లాడుతూ తెలుగు పద్యాలు-గేయాలను ఆలపిస్తూ సభికులను ఆకట్టుకున్నారు.

డాక్టర్ భీంపల్లి శ్రీకాంతX మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చిన్నంపల్లి బాల్‌రెడ్డి గజల్ గేయాలను ఆలపించారు. డాక్టర్ సురేఖారెడ్డి, డా.నలవోలు నరసింహారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ జె.సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రావూరి వనజ, హేమలత, లక్ష్మిదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మృత్యుంజయుడు

సావిత్రిబాయిపూలే జయంతిని

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

- టీ- మాస్ జిల్లా కన్వీనర్ చంద్రకాంతX

పాలమూరు, జనవరి 3: సావిత్రిబాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీ- మాస్ జిల్లా కన్వీనర్ బి.చంద్రకాంతX ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సావిత్రిబాయిపూలె 187వ జయంతిని టీ-మాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మ, కుశాల్‌దేవి, యాదమ్మ, వెంకట్రాములు, ప్రవీణ్, రాము, ఆదివిష్ణు, ఉస్సేనX బీ, సుల్తానబేగం, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కె.రామకృష్ణగౌడ్, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, రాము, ఆచారి, జి.వెంకట్రాములు, శ్రీనివాస్‌రెడ్డి, సంధ్య, నిర్మల, ఆచారి, నరసింహా, తిరుపతిరెడ్డి, వెంకట్, మోహనX రావు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల చదువు కోసం కృషి

మహిళల చదువు కోసం అహర్నిషలు పరితపించిన త్యాగమూర్తి సావిత్రిబాయిపూలే జీవితం స్ఫూర్తిదాయకమని తెలుగు పండితులు పుష్పలత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎనX టీఆర్ డిగ్రీ కళాశాలలో టీ-మాస్ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కవులు వల్లభాపురం జనార్దనX, బాదేపల్లి వెంకటయ్యగౌడ్, నందిగామ కిషోర్ కుమార్, దేవదానం, బోలయాదయ్య, కె.సి లక్ష్మినరసింహాలు తమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో టీ-మాస్ సాహిత్యవేదిక చైర్మనX చరణ్, సభ్యులు ఖాజామైనద్దీనX, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

'తొలి మహిళా ఉపాధ్యాయురాలు'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 3: దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని వక్తలు అన్నారు. బుధవారం సావిత్రిబాయి జయంతి సందర్భంగా కళాశాలలు, పాఠశాలలు స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలోని రాజేంద్రనగర్‌లో గల భగతX సింగ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సనX రాధాఅమర్, టీఆర్ఎస్ నాయకులు బెక్కెం జనార్దనX, కౌన్సిలర్లు జ్యోతి, వైస్ చైర్మనX రాములు, పూలమాలవేసి నివాళి అర్పించారు.

● పట్టణ సమీపంలోని ధర్మాపూర్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు హెడ్మాస్టర్ బైకాని బాలుయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎంసీ చైర్మనX తిరుమలేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఎదిర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇనX చార్జి హెచX ఎం దండు చెన్నప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ మోర్చ జిల్లా అధికార ప్రతినిధిగా బడెకర్ విశ్వనాథ్

భగీరథకాలనీ, జనవరి 3: బీసీ మోర్చ జిల్లా అధికార ప్రతినిధిగా బడెకర్ విశ్వానాథ్ నియమితులైయ్యారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి ఈ మేరకు బడేకర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. నాయకులు పి.రాజేందర్‌రెడ్డి, రామేశ్వరి, పద్మవేణమ్మ, చింతల మధుసూదనX, శివనాయక్, పాల్గొన్నారు.

'దళితులపై దాడి అమానుషం'

పాలమూరు, జనవరి 3: మహారాష్ట్రలోని భీమా-కోరెగావ్‌లో దళితులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, భజరంగ్‌దళ్ శ్రేణులు దాడులు చేయడం అమానుషమని దళిత సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు రాయికంటి రాందాసు, యం.కుర్మయ్య, సింగిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో దళిత సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, కేవీపీఎస్, టీఎమ్మార్పీఎస్, మాలమహానాడు, టి-మాలమహానాడు, సీఐటీయూ, టీ-మాస్ సంఘాల శ్రేణులు పాల్గొన్నారు.

నేటి నుంచి వాణిజ్య శాస్త్ర జాతీయ సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 3 : జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీకళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురు, శుక్రవారాల్లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా.జి. యాదగిరి, విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సును ఐసీఎస్ఎస్ఆర్ న్యూఢిల్లీ వారి సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రేపు మక్తల్‌లో మన జిల్లా, మన పడిపూజ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 3: అఖిలభారత అయ్యప్ప ప్రచార సమితి ఆధ్వర్యంలో ఈ నెల 5న మక్తల్ పట్టణంలో అయ్యప్ప మన జిల్లా మన పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పట్టణ కార్యదర్శి సీమ నరెందర్ తెలిపారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయ్యప్ప భక్తులకు మైనార్టీ సోదరులు అల్పాహార విందును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.సమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి చింటు గురుస్వామి, సభ్యులు సతీష్‌కుమార్, పీఈటీ రమేష్, నాగభూషణ్, గోయల్ శ్రీను, నర్సింహరావు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివి

● కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్

రాజేంద్రనగర్, జనవరి3: మున్సిపల్ అభివృద్ధికోసం ఎన్నో చర్యలు చేపట్టామని, ఇందులో అధికారులు, సిబ్బంది ఎంతగానో సహకరించారని కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయన ఇక్కడినుంచి రిలీవ్ కాగా ఆయన స్థానంలో రాంచందర్‌నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది దేవ్‌సింగ్‌నాయక్‌కు మున్సిపల్ సమావేశ మందిరంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు.కార్యక్రమంలో కమిషనర్ రాంచందర్‌నాయక్, అసిస్టెంట్ కమిషనర్ వెంకన్న, ఎంఈ సత్యనారాయణ, అధికారులు బెంజిమెనX, మొహినుద్దీనX, మధు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

భగీరథకాలనీ, జనవరి 3: జిల్లాలో వివిధశాఖల అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇనX చార్జి జేసీ క్రిష్టాదిత్య, డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

● తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగుల సంఘం, జిల్లా గజిటేడ్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

● తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంత్రి సి.లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.నాయకులు శ్రీనివాస్ గౌడ్, బొల్లం సునిల్‌కుమార్, బాబునాయుడు పాల్గొన్నారు.

'కర్వెన భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి'

పాలమూరు, జనవరి 3: మహబూబ్‌నగర్ జిల్లా కర్వెన ప్రాజెక్టులో భూ నిర్వాసితులు గిరిజనుల(లంబాడీలు)లకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహాయాన్ని అందజేయాలని గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జె.లక్ష్మణ్‌నాయక్, రవి రాథోడ్ డిమాండ్ చేశారు. బుధవారం బాధితులతో కలిసిన డీఆర్‌ఓ వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



డీఆర్‌ఓకు వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు

మనిషిని చూసి మందులు రాస్తున్నారు..!

- జనరల్ ఆస్పత్రి డాక్టర్ల తీరుపై రోగుల అసంతృప్తి
- సమయ పాలన పాటించని వైద్యులు
- ఆంధ్రజ్యోతి పరిశీలనలో పలువురు వెల్లడి



మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి 3: జనరల్ ఆస్పత్రిస్థాయి పెరిగింది... పెద్ద పెద్ద డాక్టర్లు వస్తున్నారు... అధునాతన పరికరాలు, వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయినప్పటికీ ప్రజల్లో కొంత అసంతృప్తి మాత్రం పోలేదు. ప్రైవేటు ఆస్పత్రుల్లో తీసుకున్నంత శ్రద్ధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో తీసుకోవడం లేదనే విమర్శ ఎప్పటి నుంచో ఉంది. నేటికి ప్రజల్లో ఉన్న ఆ భావనను తొలగించడంలో వైద్యులు విఫలమవుతున్నారనే చెప్పాలి. జనరల్ ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ప్రొఫెసర్ స్థాయి డాక్టర్లతో పాటు సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు కూడా ఉన్నారు. కాని ఆస్పత్రికి వస్తున్న రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి చూపిస్తున్నారని రోగులు వాపోతున్నారు. ఏదో జబ్బు, బాధతో వచ్చిన రోగులను కనీసం ముట్టుకోకుండా మనిషిని చూసి మందులు రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఒకేరకమైన మందులు, 2, 3 రోజులకు మాత్రమే ఇస్తుండడం, మిగతా మందులు బయట కొనుక్కోవాలని చెబుతుండడంపై ప్రజలు అసంతృప్తి చెందుతున్న పరిస్థితి ఉంది. ఇదిలా ఉండగా గతంలో కంటే ఆస్పత్రిలో సేవలు కొంత మెరుగుపడినప్పటికీ డాక్టర్లలో బాధ్యత కనిపించడం లేదనే భావాన్ని వ్య క్తం చేస్తున్నారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి ' ఆస్పత్రికి వచ్చిన పలువురి రోగుల నుంచి అభిప్రాయాలను సేకరించగా ఇదే విషయాన్ని తెలియజేశారు.

రెండు రోజులకే మందులు ఇచ్చారు



నాకు దగ్గు,దమ్ము జబ్బు ఉంది. గత కొన్ని నెలలుగా ఆస్పత్రిలోనే చూపించుకుంటున్నాను. బాగానేచూస్తున్నారు. కాని ఎప్పుడు వచ్చినా ఒకేరకమైన మందులు రెండు లేదా మూడు రోజులకు మాత్రమే ఇస్తున్నారు. మిగతావి బయట కొనుక్కోవాలని చెబుతున్నారు.

- చిట్టెమ్మ, ఇప్పలపల్లి

మా బాబును కనీసం ముట్టుకోలేదు



మా బాబు వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాడు. చాలాసేపు వేయిట్ చేసి చిన్న పిల్లల డాక్టర్‌కు చూపించా.కానీ బాబును కనీసం ముట్టుకోలేదు.జ్వరం కూడా చూడలేదు. మందులు రాసి పంపించారు. ప్రైవేట్, ప్రభుత్వ డాక్టర్లకు ఉన్న తేడా కనిపించింది.ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలగడం లేదు.

- నరేందర్, కొత్తగంజ్


బాగానే చూస్తున్నారు



మా ఆయనకు కడుపునొప్పి అని జడ్చర్ల ఆస్పత్రికి వెళితే పట్టించుకోకుండా ఇక్కడికి పంపారు. అయితే ఇక్కడ డాక్టర్లు బాగానే చూస్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగా కుదుటపడింది. మహిళలకు మరుగుదొడ్లు నిర్మించాలి.

- భాగ్యమ్మ, ఉదండాపూర్

బాధ్యత లేకుండా చూస్తున్నారు



నాకు షుగర్ ఉంది. ఒక చేయి నొప్పిగా ఉందని ఆస్పత్రికి వచ్చాను. డాక్టర్లు కనీసం మనిషిని పట్టుకోకుండానే చూసి మందులు రాస్తున్నారు.షుగర్ మాత్రలు లేవని, బయట తెచ్చుకోవాలని చెబుతున్నారు. టెస్టులకు వెళితే ఇప్పుడూ, అప్పుడూ అంటూ తిప్పుకుంటున్నారు. డాక్టర్లకు పూర్తిగా బాధ్యత లేకుండా పేషెంట్లను చూస్తున్నారు.

- బిల్‌కిస్‌బేగం, హబీబ్‌నగర్

12 గంటలకే డాక్టర్లు వెళ్లిపోతున్నారు



నాకు బీపీ, షుగర్ ఉంది. ఒళ్లు నొప్పులు ఉన్నాయని ఆస్పత్రికి వచ్చాను. మధ్యాహ్నం 12గంటలుకాక ముందే డాక్టర్‌గదికి తాళం వేశారు. రేపు రావాలని చెబుతున్నారు. 12 గంటల తర్వాత ఎవరికి చెప్పాలి, ఎవరితో చూపించుకోవాలి?

- సమీఉల్లా, షాషాబ్‌గుట్ట

స్కానింగ్‌కు తిరగలేకపోతున్నాం



గర్భిణులను బాగనే చూస్తున్నారు. కాని 12గంటల వరకే టెస్టులు,స్కానింగ్ తీస్తారు. ఆతర్వాత ఎంతమంది ఉన్నా, ఎంత దూరం నుంచి వచ్చినా రేపు రండని పంపిస్తారు. దీని వలన గర్భిణీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.అందరిని చూసిన తర్వాతనే డాక్టర్లు వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవా లి.

-అంజమ్మ, కేశవాపురం, కోయిలకొండ

డప్పు, చెప్పు కళాకారులకు పింఛనX ఇవ్వాలి



ధర్నాలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు జంబులయ్య

- వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి
- టీఎమ్మార్పీఎస్ నేతల డిమాండ్

పాలమూరు, జనవరి 3: తెలంగాణ రాష్ట్రంలోని డప్పు, చెప్పు కళాకారులకు నెలకు రూ.2500లు పింఛనX ఇవ్వాలని, పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెపోగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు పి.జంబులయ్య, జుట్ట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మాదిగలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని తక్షణం నిలబెట్టుకోవాలన్నారు. అన్నికులాలకు మేలు చేస్తున్న ప్రభుత్వాలు మాదిగలకు న్యాయం చేయాలన్నారు. అణచివేతకు గురవుతున్న మాదిగలు ఐక్యమై, ఆత్మగౌరవం, రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. నాయకులు జె.వెంకటయ్య, కాలె నరేందర్, కాలె రమేష్, పి.యాదయ్య, చిన్నయ్య, లక్ష్మయ్య, యం.చెన్నయ్య, రాంచంద్రయ్య, డి.రవి, డప్పు, చెప్పు కళాకారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నగదు బదిలీ వద్దు.. రేషనX షాపులే కావాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

పాలమూరు, జనవరి 3 : ప్రజలకు నేరుగా రేషనX షాపు దగ్గర సరుకులు తీసుకునే అవకాశం ఉండాలి... నగదు బదిలీ వద్దని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు నేరుగా 14రకాల సరుకులను అందించాల్సింది పోయి నగదు బదిలీ చేస్తామని చెప్పటం దారుణమన్నారు. ఉపాధి మేట్లను కొనసాగించాలనే ఉద్దేశంతో జీ.వో నెం 240ని తీసుకువచ్చారన్నారు. ఆ జీవోద్వారా ప్రజలకు ఉపాధి హామీ చట్టం దూరం చేసేందుకు కుట్ర దాగుందన్నారు. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు భూసేకరణచట్టం ప్రకారం పరిహారం అందించాలన్నారు. నాయకులు మోహనX ,హన్మంతు,పాండు, ఆదివిష్ణు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 3: కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 30 లక్షలు నిధులు మంజూరు చేయించడం అభినందనీయమని అందుకు హన్వాడ మండలం వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే వి. శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ కలెక్టర్‌ను కలిసేందుకు కలెక్టరేట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను కలెక్టరేట్ ఆవరణలో కలుసుకొని పూల మాలలు, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో యాదవ సంగ మున్నూర్ కాపు సంఘ షెడ్యూల్డ్ (కులాల) తరగతుల వారికి ఒక్కో సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణాలకు గాను రూ. 10 లక్షల చొప్పున నిధులు రూ. 30 లక్షలు మంజూరు చేయించడం వల్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొండ లక్ష్మయ్య, నాయకులు అంజిలయ్య, బాల్‌రాజు, ఆనంద్‌రెడ్డి, ఎం. క్రిష్ణయ్యగౌడ్, యాదయ్య, సుమారు వంద మంది ప్రజలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పీయూ ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు

పాలమూరు యూనివర్సిటీ: పాలమూరు యూనివర్సిటీలో ఇటీవల నూతనంగా నియమితులైన పీయూ పీజీ ప్రిన్సిపాల్ యాదిరెడ్డి జైపాల్‌రెడ్డికి ఎంఈడీ ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సింహులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు వినోద్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, విజయలక్ష్మి, ఆంజనేయులు, జయమ్మ, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ చేపట్టాలి'

పాలమూరు, జనవరి 3 : ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డంగు ఆంజనేయులు, యం.సాయిబాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుతంగా పోరాటం చేస్తున్న మందకృష్ణను అరెస్టు చేయడం సరికాదని బుధవారం ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేసింది. కార్యక్రమంలో కె.తిరుమలయ్య, రాములు, వెంకటేష్, సి.లక్ష్మయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ

మహబూబ్‌నగర్ టౌన్: జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు బుధవారం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని డీపీఓ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఆపరేటర్లు రానున్నరోజులలో కంప్యూటర్ ద్వారానే పనులు చేయాలనే ఉద్దేశంతో శిక్షణ ఇస్తున్నట్లు డీపీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. త్వరలో ఎన్నికలు వస్తున్నందున ప్రతి ఒక్క కంప్యూటర్ ఆపరేటర్ తన పని తీరును మెరుగు పర్చుకోవాలని నిపుణులు సూచించారు. కార్యక్రమంలో ఈఓ శేఖర్‌రెడ్డి, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పీయూలో సావిత్రిబాయిపూలే జయంతి

పాలమూరు యూనివర్సిటి, జనవరి 3: బహుజనుల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను పీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు ఆంజనేయులు, సురేష్, రమేష్, రమాదేవి, పౌర్ణమి, రవి, తదితరులు పాల్గొన్నారు.

వే బిల్లు ఉన్నప్పటికీ పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు

- కలెక్టర్‌ను కలిసిన పట్టణ మేస్త్రీలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ , జనవరి 3: ఇసుక అవసరం ఉండి ఆనX లైనX లో బుక్ చేశాం. అందుకు వే బిల్లు నెంబర్ వచ్చింది. దాని ఆధారంగానే రామనX పాడ్ నుంచి ఇసుకను తరలిస్తున్నాం. కాని పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పాలమూరు పట్టణానికి చెందిన మేస్త్రీలు, టిప్పర్ యజమానులు కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ వే బిల్లులుంటే పోలీసులు అడ్డుపడడం ఏమిటని, ఎస్పీతో మాట్లాడుతానన్నారు. నెలలోగా కొండాపూర్, అంకిళ్ల వాగు నుంచి ఇసుక అనుమతులను ఇవ్వనున్నట్లు కలెక్టర్ సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 3: గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషనX ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం డీఈఓ సోమిరెడ్డి తన చాంబర్‌లో ఆవిష్కరించారు. నాయకులు అంతిరామ్‌నాయక్, ఖలీల్‌అహ్మద్, వెంకటకృష్ణయ్య, పలువురు పాల్గొన్నారు.

Describe Darwin's theory of evolution

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.


9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:
- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.
Due to variation during sexual reproduction one green beetle evolved among them.
This green beetle can pass the colour to its progeny which are green beetles.
Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.
The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.
The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

10th Biology

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.
(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.
(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.
Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.
(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.
Thus, fossils have an importance in deciding evolutionary relationship.
Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుథియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజ్‌నీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంపాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. **జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. **లైబిరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్ధక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొంబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

క్రైమ్ వార్తలు



బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఎక్సైజ్ దాడులు

వనపర్తి క్రైం, జనవరి 3: వనపర్తి మండల పరిధిలోని నాసనల్లి తండాలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. సారా తయారు, విక్రయిస్తున్న వెంకటేష్, పెంటయ్యను అదుపులోకి తీసుకొని 400లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు డీటీఎఫ్ ఎస్సై వెంకట్రాములు తెలిపారు. దాడులలో హెడ్ కానిస్టేబుల్ భగవంతుగౌడ్, కొండన్న, పాష, విష్ణు, లక్ష్మి పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. వ్యక్తికి గాయాలు

ధరూరు, జనవరి 3: జోగుళాంబ గద్వాల జిల్లా మండల కేంద్రంలో బుధవారం ఆటో బోల్తాపడి వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. ధరూరు నుంచి చింతరేవులకు వెళ్తున్న ఆటో ధరూరులోని రైల్వే బ్రిడ్జి దగ్గర ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడడంతో చింతరేవుల గ్రామానికి చెందిన రాజుకు కాలు విరిగింది. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించగా.. చికిత్స నిమిత్తం గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆటోలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

కల్లు విక్రయదారుల బైండోవర్



తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేస్తున్న అధికారులు

ఊట్కూర్, జనవరి 3: మహబూబ్‌నగర్ జిల్లా ఊట్కూర్ మండలంలోని ఎడవెల్లి, వల్లంపల్లి, ఊట్కూర్ గ్రామాల్లో అనుమతులు లేకుండా అక్రమంగా కల్లును విక్రయిస్తున్న ఆరుగురిని బుధవారం ఎక్సైజ్ అధికారులు తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఎడవెల్లికి చెందిన ఆంజనేయులుగౌడ్, వల్లంపల్లికు చెందిన సుజాత, ఊట్కూర్‌కు చెందిన భీంగౌడ్, నర్సింహగౌడ్, శాంత కుమార్ గౌడ్‌లు లైసెన్స్ లేకుండా కల్లును విక్రయిస్తున్నందుకు పట్టుకుని రూ.లక్ష జరిమానా, ఏడాదికాలం పూచీకత్తుతో తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కాళప్ప ముందు హాజరు పరిచిబైండవర్ చేసిన అనంతరం వదిలివేశారు. కార్యక్రమంలో ఎస్సై షేక్ ఫరీద్, హెడ్ కానిస్టేబుల్ పాపరాయడు, కానిస్టేబుల్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీసులు మరుగుదొడ్ల నిర్మాణం అడ్డుకోవడంతో...

విద్యుత్ టవర్ ఎక్కిన సర్పంచు

ఖిల్లాఘనపురం, జనవరి 3: బస్టాండులో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలను పోలీసులు అడ్డుకోవడంతో ఏకంగా ఆ గ్రామ సర్పంచు 11 కేవీ విద్యుత్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిన ఘటన వనపర్తి జిల్లా ఖిల్లాఘనపురం మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టగా, మరోవైపు మండల కేంద్రంలోని బస్టాండులోనే మలమూత్రశాలలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే బస్టాండ్‌లో మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనా అధికారులు పనులు చేపట్టక పోవడంతో స్వయంగా గ్రామ సర్పంచు సామ్యనాయక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్మాణ పనులను మొదలు పెట్టారు. అయితే కొద్ది సేపటికే అక్కడికి చేరుకున్న కొత్తకోట సీఐ సోమ్‌నాథ్‌సింగ్ పనులు అడ్డుకున్నారు. స్థానికంగా ఉన్న ఒక వర్గం వారు మరుగుదొడ్ల నిర్మాణాలకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమకు ఫిర్యాదు చేశారని అయన గ్రామస్థులకు తెలిపాడు. అయితే గతంలో బస్టాండు ఆవరణలో



రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్థులు

మరుగుదొడ్లు ఉన్న స్థలంలోనే కొత్తగా నిర్మిస్తే వారికి అభ్యంతరం ఏంటని గ్రామస్థులు పోలీసులను నిలదీసి, పనులను కొనసాగిస్తుండగా.. సీఐ అడ్డుకున్నారు. దీనిపై విచారణ చేశాక నిర్మాణాలకు అనుమతులు ఇప్పిస్తామని చెప్పారు. అయినా సర్పంచు వినక పోవడంతో ఆయనపై సీఐ కొంత దురుసుగా వ్యవహరించారని గ్రామస్థులు రోడ్డుపై బైటాయించారు. మరోవైపు అక్కడే ఉన్న 11 కేవీ విద్యుత్ టవర్ ఎక్కిన సర్పంచు సామ్యనాయక్ పనులు కొనసాగించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. దీంతో ఆవేశానికి లోనయిన గ్రామస్థులు సీఐ మీద తిరగబడ్డారు. ప్రజల కోసం మరుగుదొడ్లు నిర్మిస్తుంటే అడ్డుకోవడం దేనికని సర్పంచు కెమైనా అయితే మిమ్మల్ని కూడా వదలమని పోలీసులను హెచ్చరించారు. సమస్యను పరిష్కరించుకొనే వరకు తాము అండగా ఉంటామని గ్రామస్థులు నచ్చచెప్పడంతో చివరికి సర్పంచు టవర్ నుంచి కిందికి దిగి వచ్చాడు. దీంతో ప్రజలు ఊపిరి పిల్చుకున్నారు.



పట్టుబడిన ఎక్స్‌కవేటర్, టిప్పర్లు

ఎక్స్‌కవేటర్, రెండు టిప్పర్లు పట్టివేత

భూత్పూర్, జనవరి 3: టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం దాడులు చేసి రెండు టిప్పర్లను, ఒక ఎక్స్‌కవేటర్‌ను పట్టుకున్నారు. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన కెంద్యాల తమ్మప్ప, గొల్లకృష్ణయ్యతో పాటు ఎక్స్‌కవేటర్ యజమాని అయిన రాజశేఖర్, ఇంతియాజ్ ఎక్స్‌కవేటర్ సహాయంతో కృత్రిమ ఇసుక తయారీ కోసం అమిస్తాపూర్ పరిసర ప్రాంతాల్లో ఓ ప్రైవేట్ వ్యక్తి స్థలంలో మట్టిని తవ్వుతున్నారు. సమాచారం అందుకున్న మహబూబ్‌నగర్ జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం బుధవారం కాపుకాచి పట్టుకున్నారు. నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

నారాయణపేటరూరల్, జనవరి 3: మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వివాహిత అనిత (30) కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు... అదే గ్రామానికి చెందిన అనితకు, భర్త గవినోళ్ళ భగవంతు మధ్య కొన్ని రోజులుగా కలతలు ఏర్పడ్డాయి. భర్తపై అనుమానంతో గొడవ పడుతున్న ఆమె మనస్తాపం చెంది మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగింది. దీంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించి అక్కడి నుంచి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు గ్రామస్తులు లక్ష్మీనర్సింహారెడ్డి, బాలవర్ధన్, రాములు, అనంతయ్య, అశోక్ తదితరులు చర్యలు తీసుకున్నారు. ఈవిషయంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మదుసుధన్ గౌడ్ తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న హరికృష్ణ

ఉరేసుకొని మరో వ్యక్తి..

కల్వకుర్తి అర్బన్, జనవరి 3: నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన హరికృష్ణ(25) ఇంట్లో ఉరివేసుకుని అత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్ఐ రాఘవెందర్‌రెడ్డి తెలిపారు. తర్నికల్‌కు చెందిన హరికృష్ణ ఇంట్లోని కిచెX లో ఉరివేసుకొగా గుర్తించిన కుటుంబ సభ్యులు చూసేలోపే మృతి చెందాడని తెలిపారు. సంఘటనపై కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

జర్దా పాన్‌మసాల ప్యాకెట్ల పట్టివేత

ఊట్కూర్, జనవరి 3: మహబూబ్‌నగర్ జిల్లా ఊట్కూర్‌లో జర్దాపాన్ మసాలలను రంజిత్‌కుమార్ అనే యవకుడు సరఫరా చేస్తుండగా పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. మండలంలోని సంక్లాపురం గ్రామానికి చెందిన రంజిత్‌కుమార్ ఊట్కూర్ గ్రామంలో విక్రయించడానికి తీసుకొచ్చిన జర్దా పాన్ మసాల ప్యాకెట్లను ఎస్సై నర్సయ్య బృందం పంచ్ మసీద్ సమీపంలో పట్టుకున్నారు. దాదాపు నాలుగు వేల రూపాయల విలువ గల జర్దా పాన్ మసాల ప్యాకెట్లు ఉండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ఎల్లప్ప, నర్సిములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పట్టుకున్న పాన్‌మసాలను చూపిస్తున్న పోలీసులు

నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించినందుకు..

వ్యక్తిపై 3 కేసులు నమోదు

గద్వాలక్రైం, జనవరి 3: ఎక్సైజ్ నిబంధనలకు వ్యతిరేకంగా గ్రామాలలో బెల్ట్ దుకాణాలను పెట్టించి అక్కడ అధిక రేట్లకు మద్యం అమ్మేవిధంగా చేసిన వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేసి 3 కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషX లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని పాతబస్టాండ్‌లో గల కనకదుర్గ వైనX్స దుకాణం కల్గిన గోX పాడు బాబుకు అక్టోబర్ 2005 నుంచి సెప్టెంబర్ 2007 వరకు లైసెX్స ఉందన్నారు. అయితే ఆగస్టు 31, 2017న గణేష్ నిమజ్జనం సందర్భంగా కనకదుర్గ వైనX్స దుకాణం నుంచి కొన్ని మద్యం బాటిల్స్‌ను తీసుకొని పోతున్న కొందరు వ్యక్తులను పట్టుకొని విచారించగా, కనకదుర్గవైనX్స నుంచి తెచ్చినట్టు ఒప్పుకున్నారన్నారు. అయితే ఎక్సైజ్ నియమాల ప్రకారం భారతదేశంలో తయారైన మద్యం బాటిల్స్ అయితే 6 క్వాటర్లు, ఫారెX మద్యం అయి ఉంటే 6 క్వార్టర్లు, బీర్లు అయితే 12 కంటే మించి ఒక వ్యక్తికి ఇవ్వరాదన్నారు. అయితే కనకదుర్గ వైనX్స నుంచి ఎక్కువ మొత్తంలో మద్యం బయటకు విక్రయించి బెల్ట్ దుకాణాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నించిన గోX పాడు బాబుపై 31.8.2017లో కేసు నమోదు చేసామని, బుధవారం పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. బాబుపై ఎక్సైజ్‌శాఖ పరిధిలో ఉన్న 3 కేసులను నమోదు చేసామని ఆయన తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

బాలానగర్, జనవరి 3: బాలానగర్ మండల కేంద్రంలోని సంతబజారులో మీ సేవ కేంద్రం ముందు బుధవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఓ టిప్పర్ వేగంగా వెళ్తుండగా కల్లుతాగిన ఓ మహిళ అకస్మాత్తుగా టిప్పర్‌కు అడ్డంగా వచ్చింది. దీంతో టిప్పర్ డ్రైవర్ బ్రేక్ వేయడంతో మహిళ స్వల్ప గాయాలతో బయట పడింది.

ప్రమాదంలో మహిళ టిప్పర్ కిందికి వెళ్లడంతో సంఘటన ప్రత్యేక్షంగా చూసిన ప్రజలు మహిళ మృతి చెందినట్లు బావించారు. స్థానికులు ఆమెను టిప్పర్ కింది నుంచి బయటకు లాగి చీవాట్లు పెట్టి ఇంటికి పంపించారు.



టిప్పర్ కింద మహిళ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మీయుల కోసం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

తిరిగి నేరాలు చేయకుండా చర్యలు

- ఖైదీలకు కౌన్సెలింగ్
- వెయ్యి గజాల స్థలం ఇస్తే పెట్రోల్ బంక్ ఏర్పాటు
- జైళ్లశాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ బి.సైదయ్య



మాట్లాడుతున్న జైళ్లశాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ బి.సైదయ్య

నాగర్‌కర్నూల్ క్రైం, జనవరి3: ఖైదీలు తిరిగి నేరాలు చేయకుండా కౌన్సెలింగ్ ఇచ్చి మంచి మార్గంలో నడిచేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని జైళ్లశాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ బి.సైదయ్య అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ సబ్‌జైలును తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. జైలు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులైన ఖైదీలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఖైదీలకు ప్రతిరోజు ఎక్సైజ్, యోగ చేయిస్తున్నామని చెప్పారు. వారితో దినపత్రికను చదివిస్తున్నామని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై వెయ్యి గజాల స్థలం ఎవరైనా ఇస్తే పెట్రోల్‌బంక్ ఏర్పాటు చేసి ఖైదీలతో నాణ్యమైన పెట్రోల్‌ను జిల్లా ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ సబ్‌జైలర్ శివకుమార్‌గౌడ్, నాగర్‌కర్నూల్ సబ్‌జైలర్ రమేష్ పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన రాష్ట్ర కమిటీ



తిమ్మాజిపేటలోని పాఠశాలలో కమిటీ సభ్యులు

తిమ్మాజిపేట, జనవరి3: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన, పరీక్షల నిర్వాహణ, విద్యార్థులచదువే తీరును తదితర అంశాలను పరిశీలించేందుకు బుధవారం రాష్ట్ర విద్యా మానిటరింగ్ కమిటీ పాఠశాలలను తనిఖీ చేసింది. కమిటీసభ్యులు మధుసూదనరెడ్డి, రఘునందనరెడ్డిలతో కూడిన విద్యాశాఖ అధికారుల బృందం మండలంలోని ఇప్పలపల్లి, తిమ్మాజిపేటలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాలలను తనిఖీ చేశారు. ఎఫ్1, ఎఫ్2, ఎఫ్3 పరీక్షల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, విద్యార్థులకు వేసిన మార్కుల వివరాలను వారు పరిశీలించారు. కమిటీ సభ్యులవెంట ఎంఈఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలను బుధవారం రాష్ట్రస్థాయి కమిటీ బృందం పరిశీలించింది. పట్టణంలోని గాంధీ హైస్కూల్ పాఠశాలలో నిర్వహిస్తున్న త్రీఆర్ కార్యక్రమాన్ని సమీక్షించి విద్యార్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించి వారి ప్రతిభను పరిశీలించారు. ఈ బృందం లో రాష్ట్ర పరిశీలన బృందం సభ్యులు సీతారామారావు, గాంధీ హైస్కూల్ జీహెచ్ఎం తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన పత్తి ధరలు - ఆందోళనలో రైతులు



రైతులను సముదాయిస్తున్న మార్కెట్ డైరెక్టర్

జడ్చర్ల, జనవరి 3: బాదేపల్లి పత్తి మార్కెట్‌లో పత్తికి ధర తగ్గడంతో రైతులు ఆందోళనకు దిగారు. బుధవారం మార్కెట్ ప్రధాన గేటును మూసి ధర్నాకు దిగారు. గిట్టుబాటు ధర కల్పించే వరకు ఆందోళన విరమించేదిలేదంటూ తేల్చి చెప్పారు. గత వారం పత్తికి గరిష్ఠంగా రూ. 5173 ధర రాగా, తాజాగా క్వింటాలుకు 4809 రూపాయలు రావడమేంటని ప్రశ్నించారు. మార్కెట్‌లో పత్తిని కొనుగోలు చేసే వ్యాపారులంతా సిండికేట్‌గా మారి, ధరలను తగ్గించారంటూ ఆందోళన నిర్వహించారు. ప్రధానగేటు మూసి ఆందోళన చేపట్టిన రైతులకు వద్దకు మార్కెట్ డైరెక్టర్ గోవర్దన్‌రెడ్డి, బాదేపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ శ్రీశైలంయాదవ్‌లు చేరుకుని రైతులను సముదాయించారు. పత్తి కొనుగోలుదారులను పిలిపించి, ధరలు కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మార్కెట్‌లో జడ్చర్ల ఎస్ఐ వెంకట్‌నారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నేటి నుంచి ఉచిత కంటి వైద్య శిబిరాలు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి3: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి 30 వరకు దారెడ్డి కంటి ఆసుపత్రి వారు ఉచిత కం టి శస్త్ర చికిత్స శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 4న కోస్గి, 5న శాంతినగర్, 8న ఆత్మకూరు(మద్దూరు), 9న మక్తల్, 17న నాగర్‌కర్నూల్, కోయిలకొండ, 18న మద్దూరు, 19న మహబూబ్‌నగర్, 22న ఆమన గల్, 23న గద్వాల్, 24న కల్వకుర్తి, ఆత్మకూరు, 25న అయిజ, 29న అచ్చంపేట, 30న పెబ్బేర్, కొడంగల్ మండలాల్లో నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా తిరుమలనాథ స్వామి శకటోత్సవం



ఆలయం చుట్టు గొర్రెల బండితో తిరుగుతున్న భక్తులు

బాలానగర్, జనవరి 3: మహబూబ్‌నగర్ బాలానగర్ మండల పరిధిలోని పెద్ద రేవడి గ్రామ శివారులోని దేవుని గుట్టపై వెలసిన తిరుమలనాథ స్వామి శకటోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ట్రాక్టర్లు, కార్లు, లారీలు, ఆటోలు ఆలయం చుట్టు ప్రదర్శనలు చేయించారు. సంప్రదాయ బద్ధంగా గొర్రెపోతుల రథంపై, ఎడ్ల బండ్లపై స్వామి వారి చిత్రపటాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాయివెంకటరెడ్డి, సర్పంచ్ రఘు మారెడ్డి దంపతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కృషివల్లే నేడు విద్యుత్

మిడ్జిల్, జనవరి3: నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి వల్లే నేడు రాష్ట్రంలో 24గంటల విద్యుత్ సరఫరా చేపడుతున్నారని మిడ్జిల్ నిర్వహించిన సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మల్లురవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాలవర్ధన్‌గౌడ్, డీసీసీ ప్రధానకార్యదర్శి సాయిలు, కార్యదర్శి సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

మూతబడి

ఆంధ్రజ్యోతి విజిట్

- నారాయణపేట పట్టణంలోనే మూడు స్కూళ్ల మూసివేత
- శాంతినగర్ పాఠశాలలో అంగన్‌ వాడీ కేంద్రం
- శాత వాహన కాలనీ బడిలో ఉద్యాన శాఖ కార్యాలయం
- గండీడులో ఈ ఏడాది ఏడు పాఠశాలలకు తాళం
- ఇద్దరే విద్యార్థులుండడంతో కోడిపర్తి బడికి మంగళం
- అద్దె చెల్లించక మూతపడిన టైరోడ్డు పాఠశాల
- ధరూరు మండలంలో రెండు బడుల మూత
- వనపర్తి జిల్లాలో ఏడు పాఠశాలలు బంద్

తండాలు, పల్లెలకు సర్కార్ విద్య క్రమంగా దూరమవుతోంది. విద్యార్థులు చేరకపోవడం, లేదా ఒకరిద్దరు మాత్రమే ఉండడం, ఉపాధ్యాయులు సక్రమంగా హాజరు కాకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్తున్నాయి. ఈ విషయంపై 'ఆంధ్రజ్యోతి' సమగ్ర కారణాలను అన్వేషించింది. మహబూబ్‌నగర్, జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లోని మూత పడిన పాఠశాలలను సందర్శించింది. స్థానికులతో, సంబంధిత అధికారులతో మాట్లాడి కారణాలు తెలుసుకున్నది.


పేటలో మూత పడ్డ బాబాజీ మఠ్ పాఠశాల భవనం

ఇద్దరు విద్యార్థులు.. రెండు కిలోమీటర్ల దూరం


మూతబడిన కోడుపర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

జడ్చర్ల అర్బన్, జనవరి 3 : జడ్చర్ల మండలం గంగాపూర్ పరిధిలోని కోడుపర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరే విద్యార్థులుండడంతో రెండేళ్ల క్రితం మూసివేశారు. ఇక్కడి ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌ పై పంపించారు. ప్రస్తుతం ఆ ఇద్దరు విద్యార్థులు నరేందర్ (3వ తరగతి), రాజు (4వ తరగతి) రెండు కిలోమీటర్ల దూరంలోని గంగాపురం పాఠశాలలో చదువుకుం టున్నారు. అంత దూరం నుంచి వారు వస్తే వచ్చినట్లు, రాకుంటే రానట్లే అన్నట్టుగా ఉందని పాఠశాల హెచ్‌ఎం సరళాదేవి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. విద్యార్థులెవరూ రాకపోవడంతో ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌ పై పంపించి, పాఠశాలను మూసివేశామని జడ్చర్ల ఎంఈవో మంజులాదేవి తెలిపారు.

గిరిజనానికి బడి దూరం

- తండాల్లోని పాఠశాలల మూసివేత


కంచెల్‌కుంట తండాలో మూతపడ్డ పాఠశాల

గండీడ్, జనవరి 3 : మండలంలోని గిరిజన తండాల చిన్నారులకు బడి దూరమవుతోంది. ఈ సంవత్సరంలోనే ఏడు పాఠశాలలు మూతపడ్డాయి. మండలంలోని కంకెలకుంట తండా, బండమీదితండా, మదిరెమీది తండా, బోరింగ్ తండా, గోవింద్‌పల్లి తండా, కుచ్చమీది తండా, జగ్గంపల్లి తండాలో బడులు మూతపడ్డాయి. ఆయా తండాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పాఠశాలలు మూతపడడంతో తమ పిల్లలు దూర ప్రాంతంల్లోని ఉన్న పాఠశాలలకు వెళ్లకతప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సెలవుపై ఉపాధ్యాయురాలు


మూతబడిన తుల్జానాయక్‌తండా పాఠశాల భవనం

మిడ్జిల్, జనవరి 3 : మిడ్జిల్ మండలం సింగందొడ్డి గ్రామ పంచాయతీ తుల్జానాయక్‌తండా పాఠశాలలో విద్యార్థులున్నా ఉపాధ్యాయురాలి నిర్లక్ష్యంతో మూతబడినట్లు తండావాసులు తెలిపారు. టీచర్ సక్రమంగా రాకపోవడంతో తమ పిల్లలను మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఆ టీచర్ ఎడ్యుకేషన్‌ సెలవుపై వెళ్లినట్లు సమాచారం.

ఉపాధ్యాయులు లేక..

దామరగిద్ద, జనవరి 3 : మండలంలోని వత్తుగుండ్ల పంచాయతీ ఆమ్లెట్ గ్రామం సార్లగడ్డ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు లేక రెండేళ్ల క్రితం మూతబడింది. ఆ భవనంలో ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోంది. ఉపాధ్యాయుడు లేకనే పాఠశాల మూత పడిందని తండా వాసులు తెలిపారు.

విద్యార్థుల్లేక బళ్ల మూత


దామరగిద్ద మండలం సార్లగడ్డ తండాలో మూతపడ్డ పాఠశాలలో అంగన్‌వాడీ విద్యార్థులు

నారాయణపేట, జనవరి 3 : విద్యార్థులు లేకపోవడంతో నారాయణపేట్ట పట్టణంలో మూడు పాఠశాలలు మూతపడ్డాయి. బాబాజీ మఠ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2016 జూన్‌ లో ఏడుగురు విద్యార్థులు, ఒక వలంటీర్ ఉండేవారు. ఇద్దరు విద్యార్థులు డ్రాపౌట్ కావడంతో ఈ పాఠశాలను సింగార్ బేస్ ప్రాథమిక పాఠశాలలో కలిపారు.

- శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో తొమ్మిది మందే విద్యార్థులుండడంతో 2015లోనే సింగార్ బేస్ పాఠశాలలో చేర్చారు. ఉపాధ్యాయుడు వెంకటయ్యను అశోక్‌నగర్ ప్రాథమిక పాఠశాలకు డిప్యుటేషన్‌ పై పంపించారు. ప్రస్తుతం ఆ పాఠశాలలో అంగన్‌ వాడీ కేంద్రం కొనసాగుతోంది.
- శాతవాహన కాలనీ పాఠశాల విద్యార్థులు లేక 2013లోనే బడి మూతపడింది. ఆ భవనాన్ని ప్రస్తుతం ఉద్యాన శాఖకు కేటాయించారు.

సున్నా ఎన్‌ రోల్‌మెంట్

- నక్కరామయ్య కాలనీ పాఠశాల


ఎంఈఓ వెంకటయ్య (ఫైల్)

ఊట్కూర్, జనవరి 3: మండలంలోని వల్లంపల్లి పంచాయతీ పరిధిలోని నక్కరామయ్య కాలనీకి మూడేండ్ల క్రితం పాఠశాల మంజూరైనా, నేటికీ ప్రారంభం కాలేదు. ఈ పాఠశాల 2015లో పాఠశాల మంజూరైంది. విద్యావలంటీర్‌ను కూడా నియమించారు. కాలనీలోని ఓ ఇంట్లో బడిని ప్రారంభించాలనుకున్నారు. కానీ విద్యార్థులు చేరలేదు. రెండో ఏడాది కూడా ఎవరూ రాలేదు. దీంతో విద్యావలంటీర్‌ను వేరే పాఠశాలకు కేటాయించారు. ఈ కాలనీ నారాయణ పేట పట్టణానికి అత్యంత సమపంలో ఉండడంతో పిల్లలంతా పట్టణంలోని వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. కాలనీలో విద్యార్థులున్నా, ఆ పాఠశాలలో మాత్రం సున్నా ఎన్‌ రోల్‌మెంట్ నమోదు కావడం గమనార్హం. విద్యార్థులుంటే పాఠశాలను నడిపిస్తామని ఎంఈఓ వెంకటయ్య తెలిపారు.

తిరోగమనం

- సమస్యల సుడిలో సర్కారీ స్కూళ్లు
- కొన్ని పాఠశాలల్లో పిల్లలు, ఉపాధ్యాయులూ తక్కువే
- పిల్లలు లేక పాఠశాలల మూసివేత

ఆంధ్రజ్యోతి గద్వాల, జనవరి 3 : అక్షరాస్యత శాతంలోనే అట్టడుగు స్థానంలో ఉన్న జోగుళాంబ గద్వాల జిల్లాలో సర్కారీ స్కూళ్ల తిరోగమన దిశలో పయనిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. మరికొన్ని పాఠశాలల్లో మాత్రం ఇందుకు భిన్నంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు లేని పరిస్థితి చోటుచేసుకోవడంతో పాఠశాలకు తాళాలు వేయాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొంది. ఆంధ్రజ్యోతి బుధవారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల విజిట్‌లో అతి తక్కువగా విద్యార్థులు ఉన్నటువంటి పాఠశాలలపై దృష్టి సారించింది.


నలుగురు విద్యార్థులకు పాఠం బోధిస్తున్న ఉపాధ్యాయుడు


చెడిపోయిన బోరు

- ధరూరు మండలం, మీర్జాపురంలో ప్రాథమిక పాఠశాలలో ఒకే విద్యార్థి, ఒకే టీచర్, ఒకే విద్యార్థి ఉండడంతో పాఠశాలలు నడిపే పరిస్థితి లేక చివరకు పాఠశాలలను మూసివేసి ఆవిద్యార్థిని పట్టించుకోలేదు. ఉపాధ్యాయుడిని మాత్రం చిన్నపాడు పాఠశాలకు డిప్యూటేషన్‌ పై పంపించాడు.
- వడ్డేపల్లి మండలం పైపాడులోని పాఠశాలలో 118మంది విద్యార్థులు చదువుతున్నారు. కాని మండల విద్యాధికారి రికార్డుల్లో మాత్రం కేవలం 12మంది మాత్రమే చదువుతున్నట్లు ఉంది. ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో దొడ్డు బియ్యంతో అన్నం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.


అయిజలో ఎంపీహెచ్‌ ఎస్ పాఠశాలలో విద్యార్థులు

- అయిజ మండల కేంద్రంలో జడ్పీ బాలుర పాఠశాలలో 578 మంది విద్యార్థులు, 20మంది ఉపాధ్యాయులతో బాగానే నడుస్తుంది. ఈ పాఠశాలలో మంచి నీటి, మరుగుదొడ్ల వసతి లేదు. ఫ్లోరైడ్ నీరు తాగడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురౌతున్నారు.
- గద్వాల మండలంలోని పుటాన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ తరగతి వరకు ఉన్నది. అక్కడకు వెళ్లిన ఆంధ్రజ్యోతికి బుధవారం నలుగురు విద్యార్థులు కనిపించారు. ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఒకరు పాఠాలు బోధిస్తూ.. మరొకరు గదిలో కూర్చున్నారు. ఆతర్వాత కొద్ది సేపటికి మరో ఉపాధ్యాయుడు తరగతికి వెళ్లగా ఇంకొకరు గదిలో కూర్చున్నారు. నాలుగేళ్ల నుంచి ఇదే పరిస్థితి ఉందని తెలిసింది.

తెరచుకోని అవతలిగడ్డ తండా పాఠశాల


మూతపడ్డ అవతలిగడ్డ తండా ప్రాథమిక పాఠశాల

మహబూబ్‌నగర్ రూరల్, జనవరి 3: మహబూబ్‌నగర్ మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అవతలిగడ్డ తండా ప్రాథమిక పాఠశాల రెండేళ్ల క్రితం మూతపడింది. ఉపాధ్యాయులు సక్రమంగా రాకపోవడం వల్లే బడి మూతపడిందని స్థానికులు తెలిపారు. ఆ టీచర్ తరుచూ సెలవులు పెట్టేవాడని చెప్పారు.

అద్దె చెల్లించకపోవడంతో..

కృష్ణ, జనవరి 3: మండలంలోని టైరోడ్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గతంలో అద్దె భవనంలో కొనసాగేది. అద్దె సక్రమంగా చెల్లించకపోవడంతో 2014లో అప్పటి విద్యాశాఖ అధికారులు మూసివేసినట్లు ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. అవసరమైన నిధులు కేటాయించి పాఠశాలను పునఃప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

వనపర్తి జిల్లాలో ఏడు పాఠశాలల మూత


మదనాపురంలోని ఎంపీపీఎస్ పాఠశాలను వ్యవసాయ అధికారి కార్యాలయంగా మార్చారు

వనపర్తి విద్యావిభాగం, జనవరి 3: జిల్లాలో ఏడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతబడ్డాయి. విద్యార్థులు లేకపోవడంతో ఈ పాఠశాలలను మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మదనాపురంలోని ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాల మూతపడింది. ప్రస్తుతం ఆ పాఠశాలలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయం కొనసాగుతోంది. అలాగే పెద్దమందడి మండలంలోని ఎంపీపీఎస్ ముందరి తండా, ఎంపీపీ నాగులకుంట తండా, గోపాల్‌పేట మండలంలోని ఎంపీపీఎస్ ధర్మాయ్య తండా , పాన్‌గల్ మండలంలోని ఎంపీపీఎస్ దావాజీపల్లి తండా, ఎంపీపీఎస్ రేమద్దుల, వనపర్తిలోని ఎంపీపీఎస్ రాఘవేంద్రనగర్ పాఠశాలలు కూడా మూతబడ్డాయి. ఈ పాఠశాలల భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌ పై పక్కనున్న పాఠశాలలకు పంపించారు.


దామరగిద్ద మండలం సార్లగడ్డ తండాలో అంగన్‌ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న పర్యవేక్షణ అధికారి రవిశంకర్


పేట పాఠశాల భవనంలో కొనసాగుతున్న అంగన్‌ వాడీ కేంద్రం


ధరూరు మిర్జాపురంలో మూతపడ్డ పాఠశాల


గోపాల్‌పేట మండలంలోని బుద్దారం ధర్మతాండ పాఠశాల

నోరు తిరుగుతోందా?

How can a
clam cram
in a clean
cream can?

సామెత


శతకోటి దరిద్రాలకు
అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



రంగులు వేయండి



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
నిచ్చెన

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



నేడు హెచ్‌ఎంలకు అవగాహన సమావేశం

గండీడ్, జనవరి 3: మండలంలోని హెచ్‌ఎంలకు గురువారం అవగాహన సమావేశం నిర్వహించ నున్నట్లు ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. ఈ సమావేశానికి గండీడ్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9.30 గంటలకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య కమిటీ సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

కంప్యూటర్ ఉన్నా ఉపయోగం సున్నా

- నెరవేరని ఈ-పంచాయతీ లక్ష్యం
- మూలనపడుతున్న కంప్యూటర్లు
- ఆపరేటర్లను నియమించకపోవడమే ప్రధాన కారణం
- కరెంటు, నెట్ సదుపాయాల్లో ఇబ్బంది

మహబూబ్‌నగర్ రూరల్, జనవరి 3: ప్రభుత్వ పాలనంతా ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఆన్ లైన్ సేవలు కేవలం మండల స్థాయిలోనే కాకుండా గ్రామస్థాయిలో కూడా అందించేందుకు ప్రభుత్వం ఈ పంచాయతీల పేరుతో గ్రామపంచాయతీలకు కంప్యూటర్లు అందించింది. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ పంచాయతీ రాజ్ వ్యవస్థకు నూతన హంగులు తీసుకొచ్చేందుకు ఈ పంచాయతీలకు శ్రీకారం చుట్టారు. ప్రతి పంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ సౌకర్యంలో పాటు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించారు. ఇందులో గ్రామపంచాయతీ పన్నుల వసూళ్లు, ఇంటి నిర్మాణం కోసం తీసుకునే అనుమతులు, వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి ప్రగతి మొదలైన అంశాలను పొందుపరిచి దీని ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రభుత్వం భావించింది. కానీ వాటిని నిర్వహించేందుకు ఆపరేటర్లను నియమించడంలో మాత్రం విస్మరించింది. కొన్ని గ్రామాల్లో నెట్ సౌకర్యం కల్పించలేదు. దీంతో కంప్యూటర్లు పనికిరాకుండా పోయాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. గ్రామ కార్యదర్శులు ఎప్పటిలాగానే మండల పరిషత్ కార్యాలయంలోని కంప్యూటర్లలో తమ నివేదికలను నమోదు చేసుకుంటున్నారు. రూరల్ మండలంలో మొత్తం 17 గ్రామాలకు గాను ధర్మాపూర్, జమిస్తాపూర్, చౌదర్‌పల్లి, బొక్కలోనిపల్లి గ్రామాల్లో ఈ పంచాయతీ సేవలు అందించేందుకు దశల వారిగా కంప్యూటర్లు అందించారు. అయితే జైనల్లీపూర్‌లో మినహా మిగిలి గ్రామాల్లో ఆపరేటర్లు లేకపోవడం, విద్యుత్ సౌకర్యం, నెట్ సౌకర్యం కల్పించడంలో జాప్యం అయినందున అవి మూలన పడ్డాయని మండల అధికారులు అంటున్నారు.



నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్

ఈ- పంచాయతీ ద్వారా అందించే సేవలు..

ఈ- పంచాయతీల ద్వారా గ్రామం మొత్తం జనాభా, నీటి వనరులు, ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల డిమాండ్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్‌లోడ్ చేయాలి. అదే విధంగా ఆ గ్రామంలోని జనన, మరణ నమోదు, ప్రజల ఇంటి నిర్మాణాలకు అవసరమైన అనుమతులు, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, గ్రామపంచాయతీకి వస్తున్న ఆదాయం వివరాలు నమోదు చేయాల్సి ఉంది. కానీ ఆపరేటర్లు లేకపోవడంతో ఈ పనులేవి జరగకపోగా కంప్యూటర్లు కూడా నిరుపయోగంగా ఉన్నాయి.

ఈ- పంచాయతీలు పనిచేసేలా చర్యలు తీసుకుంటాం



ఈ-పంచాయతీలను ప్రారంభించినా వాటిసేవలు మాత్రం వినియోగంలో లేవు. గ్రామపంచాయతీలకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేశాం. కానీ ఆపరేటర్లు, నెట్, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కొంత ఇబ్బంది ఏర్పడింది. గ్రామ కార్యదర్శులను ఆదేశించి త్వరలోనే ఈ పంచాయతీలను పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

- మొగులప్ప, ఎంపీడీఓ

ఆర్థికాభివృద్దే లక్ష్యం

ఏపీఎం ఎన్.మాధవి



మహబూబ్‌నగర్ రూరల్, డిసెంబరు3: మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకు వెలుతున్నామని మహబూబ్‌నగర్ రూరల్ మండల మహిళ సమాఖ్య ఏపీఎం ఎన్.మాధవి తెలిపారు.

మండలంలో ఎన్ని సంఘాలు ఉన్నాయి, వాటి పని తీరు ఎలా ఉన్నది?

మండలంలో 30 గ్రామ సంఘాలు, 63 మహిళా సంఘాలు ఉన్నాయి. ఆ సంఘాల పనితీరు మెరుగ్గా ఉంది. కొన్ని సమస్యాత్మక సంఘాలను ఈ సంవత్సరం రీడిజైన్ చేసి బ్యాంక్ రుణాలు ఇప్పించే ప్రయత్నం చేస్తాం.

2017-18 సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ టార్గెట్ ఎంత ?

బ్యాంక్ లింకేజీ ప్రస్తుత మండలంలోని మణికొండ, ఇప్పలపల్లి, గాజులపేట, కలుపుకొని రూ. 9 కోట్ల 94లక్షల 30వేలు టార్గెట్ ఉన్నది.

సమస్య ద్వారా మీ లక్ష్యం ఏమిటి ?

ప్రభుత్వం, ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు సమాఖ్య ద్వారా సంఘాలను పటిష్ఠపరిచి వారికి స్త్రీనిధి, బ్యాంక్ రుణాలు అందేలా చర్యలు చేపట్టి జీవనోపాధి కల్పించడమే మా లక్ష్యం.

సావిత్రిబాయి ఆదర్శవంతురాలు



ముకర్లబాద్ పాఠశాలలో సావిత్రిబాయికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

గండీడ్, జనవరి 3: సావిత్రిబాయి పూలూ ఆదర్శవంతురాలని మండల యూటీఎఫ్ నాయకులు అన్నారు. బుధవారం ముకర్లబాద్‌లో యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయ వృత్తిలోనే గొప్ప మేధావి అని కొనియాడారు. యూటీఎఫ్ నాయకులు సలీమ్, సత్యనారాయణ, కుర్మయ్య, వెంకటయ్య ఉన్నారు.

హన్వాడలో ఘనంగా...

హన్వాడ, జనవరి 3: మండల కేంద్రం, మునిమోక్షం గ్రామాల్లో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మునిమోక్షంలో మహాత్మపూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు నివాళి అర్పించారు. రాజు, ఉపసర్పంచ్ సాయన్న, ఆరోగ్య మిత్ర సాయన్న, చెన్నయ్య, భగవంతు, అబ్బుల్, కేశవులు గంగయ్య, శివ పాల్గొన్నారు.

హన్వాడలోని విన్నర్ పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాములు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. చిన్నదర్పల్లిలో టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

ఘనంగా సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

చిన్నదర్పల్లి(హన్వాడ) జనవరి 3: చిన్నదర్పల్లిలోని గొర్తిగట్టుపై నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారామాంజనేయస్వామి విగ్రహాలను బుధవారం ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని పూజలు చేశారు. నేతాజీ యువజనసంఘం ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 108 మంది దంపతులతో హోమం నిర్వహించి విగ్రహం ఆవిష్కరించారు. 21మంది వేద పండితులతో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు యువజన సంఘం సభ్యులు స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిష్టానాయక్, టీఆర్ఎస్‌నాయకులు అమరేందర్‌రాజు, మాజీ ఎంపీటీసీ గడ్డ బుచ్చన్న, ఎఫ్ఎస్‌సీఎస్ ఛైర్మెన్ యాదయ్య, మల్లికార్జున్ గౌడ్, రాజు పాల్గొన్నారు.



గుడిలో పూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్

సంక్షిప్త వార్తలు

ఎమ్మెల్యేకు సన్మానం

హన్వాడ, జనవరి 3: హన్వాడలో రూ. 10 లక్షలతో మున్నూర్ కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను బుధవారం జిల్లా కేంద్రంలో మండల మున్నూర్ కాపు సంఘం నాయకులు సన్మానించారు. నాయకులు కొండ లక్ష్మయ్య, ఆంజనేయులు, పెంటయ్య, కొండ ఆంజనేయులు, కృష్ణయ్య, వెంకటయ్య, బసప్ప, నర్సింహులు పాల్గొన్నారు .

రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

చిన్నదర్పల్లి, (హన్వాడ) జనవరి 3: చిన్నదర్పల్లి గ్రామంలో రోడ్ల పరిస్థితిని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. బుధవారం ఆయన గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు రోడ్లపై మురుగునీరు పారుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మురుగునీరంతా రోడ్డుపై పారుతున్నందున ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు.

ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ విడుదల

గండీడ్, జనవరి 3: బుధవారం మహ్మదాబాద్‌లో ఎస్ఎఫ్ఐ క్యాలెండర్‌ను ఎస్సై సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సావిత్రిబాయిపూలే తొలి ఆదర్శ ఉపాధ్యాయురాలని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, శివకుమార్, కృష్ణ, భీమయ్యలు పాల్గొన్నారు.

శేక్‌పల్లిలో వైద్య శిబిరం

హన్వాడ, జనవరి 3: గాలికుంటు వ్యాధులు సోకకుండా పశు వైద్యులు జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారి మౌనికారెడ్డి సూచించారు. బుధవారం శేక్‌పల్లి, అమ్మాపూర్ గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేశారు. ఆమె వెంట పశు వైద్య సిబ్బంది మంగమ్మ పాల్గొన్నారు.

జైనల్లిపూర్, మనికొండలో గ్రామసభ

మహబూబ్‌నగర్ రూరల్, జనవరి 3: రూరల్ మండలంలోని జైనల్లిపూర్, మనికొండ గ్రామ పంచాయతీల్లో సర్పంచులు యాదయ్య, అంజనేయులు అధ్యక్షతన గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ సభలో ముఖ్యంగా గ్రామపంచాయతీ, పరిధిలోని తండాల్లో ఉన్న మంచి నీటి సమస్య, అంగన్‌వాడీలో ఉన్న సమస్యలు, చిన్నారులకు ఆంగ్ల విద్యతో పాటు నిధులు గురించి చర్చించారు. గ్రామ పంచాయతీలో చేయాలని అభివృద్ధి పనులకు కొన్ని పనులకు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్‌నాయక్, సర్పంచు యాదయ్య, వార్డు మెంబర్లు, సీతారం, శంకర్‌నాయక్, శంకర్, బాలమణి, ఊశన్న, పద్మమ్మ పాల్గొన్నారు.

మనికొండలో నిర్వహించిన గ్రామ సభలో తహసీల్దార్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూసమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ భూ ప్రక్షాళన సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, వీఆర్ఓ, సర్పంచు, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

[redacted] వార్తలు

పాలమూరు మున్సిపల్ కమిషనర్‌గా రాంచందర్‌నాయక్

- రిలీవ్ అయిన దేవ్‌సింగ్



మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రాంచందర్‌నాయక్

రాజేంద్రనగర్, జనవరి2: పాలమూరు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి రాంచందర్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్ కొత్త అధికారికి చార్జ్ ఇచ్చి రిలీవ్ అయ్యారు. బాధ్యతలు తీసుకున్న కమిషనర్‌కు మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధ, కౌన్సిలర్లు, అధికారులు అభినందనలు తెలిపారు.

అభివృద్ధికి కృషి చేస్తా

మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని, అధికారులు, సిబ్బంది సహకరించాలని కమిషనర్ రాంచందర్‌నాయక్ అన్నారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పెన్షన్ కోసం వృద్ధుల ధర్నా

నవాబ్‌పేట, జనవరి 3: రెండు నెలలుగా పెన్షన్ డబ్బులు ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ వృద్ధులు ధర్నా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని మరికల్‌లో బుధవారం వృద్ధులు సుమారు రెండు గంటల పాటు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తమకు పెన్షన్ డబ్బులు ఇవ్వాలని కోరారు. పెన్షన్ రాక పోవడంతో అనేక ఇక్కట్లు పడుతున్నామన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి జేసీగా క్రిష్టా ఆదిత్య

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 3: మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్‌గా క్రిష్టాఆదిత్య బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇదివరకు నారాయణపేట డివిజన్ సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆబాధ్యతతో పాటు జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈమేరకు కలెక్టర్ రోనాల్డ్‌రోస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంతకు ముందుఉన్న జేసీ శివకుమార్‌నాయుడు హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

ఇసుక దొంగలు

- అనుమతుల పేరిట అక్రమ రవాణా
- వాగులు, వంకలను వదలని ఇసుకాసురులు
- వనపర్తి జిల్లాలో యథేచ్ఛగా ఫిల్టర్ ఇసుక దందా
- నియంత్రించడంలో విఫలమవుతున్న అధికారులు



గతంలో గోపాన్‌పేట వద్ద టీఎస్‌ఎండీసీ ఇసుక రీచ్ ఇలా..

వనపర్తి, జనవరి 3(ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. టీఎస్‌ఎండీసీ ద్వారా అనుమతులు తీసుకుని ఇసుకను తవ్వుతున్న వారు కూడా ప్రభుత్వ అవసరాల పేరిట బయట ప్రాంతాలకు ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, గద్వాల ప్రాంతాలకు ఈరీచ్ ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం. అటు అధికారులకు.. ఇటు అనధికారికంగా అడ్డుకునేవారికి మామూళ్లు ఇవ్వడంతో ఇసుకాసురుల వ్యాపారం జోరుగా సాగుతోంది.

అనుమతుల్లోనే ఉంది మతలబు..

ఇసుక అనుమతుల్లోనే అసలు మతలబు దాగి ఉంది. అధికారిక లెక్కల ప్రకారం సదరు రెవెన్యూ యంత్రాంగం ద్వారా అనుమతి పొందనిదే ఇసుకను తరలించడానికి వీలులేదు. ఒకవేళ అనుమతి తీసుకోకుండా ఇసుక రవాణా చేస్తే ఆ వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు తరలిస్తున్నవారిపై కేసు నమోదవుతుంది. జిల్లాలో ఇసుకాసురులు ఒక్క అనుమతి తీసుకుని ఐదు నుంచి ఆరు ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. ఇందుకు లోపాయికారిగా అధికారులు కూడా సహకరిస్తుండటంతో ప్రతీసారి అదే అనుమతి పత్రాన్ని చూపిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాటిలో మదనాపురం మండలం ఊకెశెట్టి వాగు, పాన్‌గల్ మండలం చిక్కెపల్లివాగు ప్రధానంగా చెప్పవచ్చు. పెద్దమందడి మండలంలోని చిన్నా చితక వాగులు కూడా ఇందుకు అతీతం కాదు. పెబ్బేరులోని యాపర్ల, గుమ్మడంలో నేరుగా కృష్ణానది నుంచే ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో కూడా చిన్నచిన్న వాగులు, వంకల నుంచి అధికంగా ఇసుక తరలుతోంది.

ఫిల్టర్ ఇసుక జిల్లాకు ప్రత్యేకం..

ఇసుక దందా అన్ని జిల్లాల్లో కొనసాగుతున్నా వనపర్తి జిల్లాలో మాత్రం ఇసుకాసురుల అత్యాశతో ఫిల్టర్ ఇసుక దందా కూడా యథేచ్ఛగా సాగుతోంది. వాల్టాకి తూట్లు పొడుస్తూ మట్టిని ఫిల్టర్‌చేసి ఇసుకగా మారుస్తున్నారు. నిన్నమొన్నటి వరకు చిన్నా చితక అవసరాల కోసం మట్టిని ఫిల్టర్ చేసి ఇసుకగా మార్చగా తాజాగా బయటపడుతున్న ఉదంతాలను చూస్తే హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు తరలించడానికి ఫిల్టర్ చేస్తున్నారు. ఇటీవల పెద్దమందడి మండలం జగత్పల్లి శివారులో ఫిల్టర్‌చేసిన ఇసుక దాదాపు 1000 ట్రిప్పుల వరకు పట్టుబడగా.. అధికారులు మాత్రం 200 ట్రిప్పులుగానే గుర్తించారు. అధికారులు సీజ్‌చేసిన తర్వాత కూడా అక్కడి నుంచి ఇసుక పెద్దమొత్తంలో తరలింది. పెద్దమిషన్ల సాయంతో ఇక్కడ ఫిల్టర్ ఇసుక దందా కొనసాగింది.

సబ్సిడీ ట్రాక్టర్ల వినియోగం..

అక్రమ మార్గాల్లో ట్రాక్టర్లు పొందుతున్న వారు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ సబ్సిడీ ట్రాక్టర్లను వ్యవసాయేతర పనులకు వాడుతున్నారు. ఒక ట్రాలీ అమర్చుకుని ఇసుక అక్రమ రవాణాను సాగిస్తున్నారు. గతేడాది పాన్‌గల్ జడ్పీటీసీ తండ్రి పెంటయ్య పేరుతో ట్రాక్టర్ మంజూరైంది. ప్రస్తుతం ఆ ట్రాక్టర్ పాన్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో ఉంది. దాన్ని పోలీసులు సీజ్ చేశారు.

స్టడీ టూర్‌కు ఉమ్మడి జిల్లా రైతులు

- తుంపర, బిందు సేద్యంపై టూర్‌లో అవగాహన



స్టడీ టూర్‌కు వెళ్తున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రైతులు

పాలమూరు, జనవరి3: ఉమ్మడి జిల్లాలోని రైతులకు బిందు, తుంపర్ల సేద్యంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జైన్ ఇరిగేషన్ సంస్థతో కలిసి మహారాష్ట్ర స్టడీ టూర్‌కు 43మంది రైతులు బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రం నుంచి తీసుకెళ్లింది. ప్రజల అవసరమైన అహార ఉత్పత్తులను పండించాలంటే రైతులు ఏమిచేయాలనే దానిపై అవగాహన కల్పిస్తామని ఇరిగేషన్ ఎస్‌ఈ ఆనంద్‌సాగర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అండ్ జిల్లా ఇరిగేషన్ అధికారి (వాలంతరి కో-ఆర్డినేటర్)చంద్రశేఖర్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహారాష్ట్ర స్టడీ టూర్‌కు రైతులను తీసుకెళ్తున్న విషయాన్ని వివరించారు. సహాజసిద్ధంగా మనకు లభ్యమవుతున్న నీటితోనే ఆహార ఉత్పత్తులను పండించేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకు మహారాష్ట్ర స్టడీటూర్‌ను ఏర్పాటుచేశామ న్నారు. నాందేడ్, జలగాం, నాసిక్, మోహార్‌వాని, షిరిడి, అహ్మద్‌నగర్, బారామతి, సోలాపూర్ ప్రాంతాల్లో పర్యటించి పంటలు, తోటలను తక్కువ నీటితో పండించే విధానం గురించి క్షేత్రస్థాయి ప్రదర్శన చేయిస్తామన్నారు. బంగారు తెలంగాణ ఏర్పాటులో రైతుల పాత్ర కీలకమైందన్నారు. ఒక్కో జిల్లానుంచి నలుగురు రైతులు, ఇద్దరు అధికారులు, సిబ్బంది కలిపి 43మంది టూర్‌కు వెళ్లారు. ఏఈ జి.వెంకటేశ్వరరావు, అనిల్‌రెడ్డి, నవీన్ కుమార్, రవిచంద్రరెడ్డి, సుధీర్‌రెడ్డి, మోహన్ గౌడ్, అనిల్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో పెబ్బేరు మార్కెట్ యార్డుకు గుర్తింపు

- ఛైర్మన్ గౌని బుచ్చారెడ్డి
- హర్షం వ్యక్తం చేస్తున్న పాలకమండలి సభ్యులు

పెబ్బేరు, జనవరి3: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చిందని వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గౌనిబుచ్చారెడ్డి తెలిపారు. బుధవారం పాలకవర్గం సమావేశం జరిగింది. ధాన్యం క్రయవిక్రయాల్లో రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. స్వయం ప్రతిపత్తి గల మార్కెట్‌గా ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్రస్థాయి గుర్తింపు రావడంతో పాలకవర్గం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పాలక వర్గం సభ్యులు మిఠాయిలను పంపిణీ చేశారు. విశ్వరూపం, అక్కిసుశీల, కోదండరాంరెడ్డి, వెంకటయ్య, రవి, రాజు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



ఛైర్మన్ కు మిఠాయి తినిపిస్తున్న మార్కెట్‌యార్డు పాలకవర్గం సభ్యులు

సావిత్రిబాయి పూలేతోనే ఆడపిల్ల చదువుకు పునాది



మాట్లాడుతున్న బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడ్

- బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడ్

దరూరు, జనవరి 3:సావిత్రిబాయి పూలే ఆడపిల్లల చదువుకు పునాది వేశారని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయగౌడు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సావిత్రిబాయి 187వ జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా ఆంజనేయగౌడు, జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండ్ల లక్ష్మిదేవి హాజరై మాట్లాడారు. బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతులు, సాంఘీక దురాచారాలు, బాల్య వివాహాలు, విద్య సావిత్రిబాయి పూలేని కదిలించాయన్నారు. మహారాష్ట్రలోని సతార జిల్లాకు చెందిన సావిత్రిబాయి పూలే బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేశారన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలన కోసం తమవంతు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఉన్నతశిఖరాలకు చేరాలంటే ప్రతిఒక్కరూ చదువుకుని ముందుకెళ్లాలని కోరారు. ధరూరు జడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఇతర సీఎంలు అనుసరిస్తున్నారు

- ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కోట్లాది రూపాయల కేటాయింపు
- కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఒరిగిందేమీ లేదు
- 24 గంటల విద్యుత్ సరఫరాతో చరిత్రను తిరగరాశారు
- ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రి మహేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ

కోస్గి రూరల్, జనవరి3: తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కేసీఆర్ పాలనను ఇతర రాష్ట్రాల సీఎంలు అనుసరిస్తూ ముందుకు వెళ్తున్నారని ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, మంత్రి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ సలీం తదితరులు అన్నారు. బుధవారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో కొడంగల్ నియోజకవర్గంలో ఇమామ్, మౌజన్‌లకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి కోట్లాది రూపాయలతో అభివృద్ధి కోసం కేటాయించారన్నారు. గత 40 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప ఏనాడు వారి సంక్షేమం కోసం ఆలోచించలేదని ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి మస్జీద్‌ల అభివృద్ధితో పాటు మస్జీద్‌లలో సేవలు అందిస్తున్న మౌజన్‌లు, ఇమామ్‌లకు గతంలో ఎన్నడు లేని విధంగా గౌరవ వేతనాన్ని అందించి వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలోని మైనార్టీ నాయకులు కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ పార్టీలను తిరస్కరించి టీఆర్ఎస్ వైపు మొగ్గ చూపుతున్నారన్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని 102 మంది ముస్లిం పెద్దలు, ఇమామ్, మౌజన్‌లకు రూ.12 లక్షల వేతనాలను చెక్కులను అందించడం హర్షణీయం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో విద్యుత్ సంక్షోభంఏర్పడి తీగలపై బట్టలు ఆరేసుకునేందుకు పనికి వస్తాయని ఎద్దేవా చేశారన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యంగా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్‌ను 24 గంటల పాటు సరఫరా చేస్తూ చరిత్రను తిరగరాశారన్నారు. రాబోయే కాలంలో మరిన్ని వెనకబడిన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ సందర్భంగా కొడంగల్‌లో రూ.25లక్షల వ్యయంతో ముస్లిం సోదరులకు కమ్యూనిటి హాలు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ, మంత్రి మహేందర్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేస్తూ మరిన్ని అభివృద్ధి పనులతో మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ప్రతి మస్జీద్‌కు రూ.1లక్ష చొప్పున నిధులు కేటాయించి మరమ్మతులను చేపడుతూ కృషి చేస్తామన్నారు. మైనార్టీల విద్యాభివృద్ధి కోసం నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాలను ప్రారంభించి ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సీఎంను గతంలో ఎన్నడు చూడలేదన్నారు. మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి తాగునీటిని, మిషన్ కాకతీయతో వ్యవసాయానికి సాగు నీరు అందిస్తూ ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిషలు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, నాయకులు కోట్ల మైపాల్ , కోస్గి ఎంపీపీ ప్రతాప్ రెడ్డి , వైస్‌ఎంపీపీ , దోమ రాజేశ్వర్ హన్మంతు రెడ్డి , అన్నకిష్టప్ప , నసీర్ , సాలీమ్ ,దయాకర్‌రెడ్డి, ముద్దప్ప, వెంకట్‌రెడ్డి, కృష్ణ, , విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూదన్ యాదవ్, పూనంచంద్‌లాహోటి, ఇంతియాజ్, ఎస్ఎం.గౌసన్, సలీం, వాహబ్, ఇసాక్, ముఖ్తార్, ఏకే.యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుతX మా ఘనతే

- అధికారంలో ఉండి విద్యుత్ ఇవ్వలేని దద్దమ్మలు, నేడు తమదే ఘనత అంటున్రు
- తెలంగాణ వస్తే అంతాచీకటి అన్న నాటి ముఖ్యమంత్రి
- రాష్ట్రంలో 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తే మీ వెంటే అన్న అసెంబ్లీలో సీఎల్పీ నాయకుడు
- విద్యుత్ ఉంటే, సరఫరా చేయలేని చేత కానితనమా.?
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జనవరి 3: రైతులకు 24గంటల పాటు ఉచిత విద్యుతX అందించిన ఘనత ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు దక్కుతుందని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. ఈసందర్భంగా బాదేపల్లి మార్కెట్ కార్యాలయంలో బుధవారం ఈనాం కార్యాలయ భవనం ప్రారంభత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతు అధికారంలో ఉండి విద్యుత్ సరఫరా చేయలేని దద్దమ్మలు, నేడు ఉచిత విద్యుతX తమ ఘనతే అని చెప్పు కోవడం సిగ్గు చేటని కాంగ్రెస్ నాయకులపై మంత్రి ధ్వజమెత్తారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం అంశంలో సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు 95శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తిచేసామని ప్రకటించుకుంటున్నారని, అలా పూర్తిచేసిన పక్షంలో మిగిలిన 5శాతం పనులు పూర్తి చేయలేని దద్దమ్మలా అని ప్రశ్నించారు. 95శాతం పనులు పూర్తిచేసినట్లయితూ మిగిలిన 5శతం పనులను త్వరితగతిన పూర్తిచేయించి, ఎన్నికల్లోకి వెళ్తారని, అలా చేయకుండానే ప్రజలను మభ్యపెట్టేవిధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గతంలో మార్కెటింగ్ వ్యవస్థ అంటేనే పట్టింపులేకుండా ఉండేదని, తెలంగాణ రాష్ట్రంలో హరీష్‌రావు మంత్రిగా మార్కెటింగ్‌శాఖలో వినూత్న మార్పులు తీసుకురావడం జరిగిందని, ప్రతి నియోజకవర్గంలో 5వేల మెట్రిక్‌టన్నుల గోదాముల నిర్మించడం, మార్కెట్‌లలో షెడ్‌లు, సౌకర్యాలు, 5రూపాయలకే భోజనం, విశ్రాంతిగృహం తదితర వాటిని నిర్మించడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీఠ వేస్తుందని, సాగునీరు అందించడంతో పాటు పంటకు ఎకరాకు 4వేల రూపాయలు పెట్టుబడి ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడ్తున్న అభివృద్ధి, కార్యక్రమాలతో ప్రజలు బ్రహ్మరథం పడ్తున్నారని, వేలాది మంది టీఆర్ఎస్ పార్టీలో స్వచ్చందంగా చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అన్ని పార్టీలు ఖాలీ కానున్నాయని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో బాదేపల్లి మార్కెట్ చైర్‌పర్సన్ శోభాగోవర్ధన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ శ్రీశైలంయాదవ్, మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాద్మిశివకుమార్‌లున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

కమీషన్ల కక్కుర్తితో రైతులకు అన్యాయం

- టీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తిన నాగం
- ఎంజీఎల్ఐలో 5మోటార్లు ప్రారంభించాలని డిమాండ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దX రెడ్డి

నాగర్‌కర్నూల్ ఆంధ్రజ్యోతి, జనవరి 3:: కమీషన్లపై కక్కుర్తితో టీఆర్ఎస్ నేతలు రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్య లునాగం జనార్దనX రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బీఅతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాత్మగాంధీ ఎత్తిపోతల పథకంలో కాలువలు, టన్నెళ్ల సామర్థ్యాన్ని కుదించడం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని నాగం జనార్దనX రెడ్డి దు య్యబట్టారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కాంట్రాక్టర్ల పక్షాన కొమ్ముకాసి సామర్థ్యాల కుదింపులు ప్రధాన పాత్ర పోషించారని దీని ఫలితంగానే ఎంజీఎల్ఐ విషయంలో రైతులు పెట్టుకున్న ఆశలు నీరుగారిపోతున్నాయన్నారు. ఆగస్టు నాటికి మహాత్మగాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా నిర్దేశించిన 3లక్షల 75వేల ఎకరాలు సాగునీరందిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన ప్రగాల్భాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకంలో కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడానికి చేసిన అనేక తప్పిదాలు బహిరంగమవుతాయనే భయంతోనే ఎంజీఎల్ఐలో ఒకేసారి 5మోటార్లను ప్రారంభించడంలేదని నాగం జనార్దనX రెడ్డి ఆరోపించారు. ఇప్పటికే మహాత్మగాంధీ ఎత్తిపోతల పథకాన్ని భ్రష్టు పట్టించ డమేకాకుండా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా డిండికి నీటిని తరలించి రైతులను నట్టేటా ముంచే ప్రయత్నాలకు టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు శ్రీకారం చుట్టారని నాగం ఎత్తిపొడిచారు. ఆరు నూరైనా డిండికి నీటిని తరలించే అంశాన్ని ఒప్పుకునే సమస్యలేదని దీనికి వ్యతిరేకంగా రైతులను సమీకరించి ఉద్యమిస్తామన్నారు. దీనికి రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన హెచ్చరించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కూడా సామర్థ్యాన్ని కుదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఒక టన్నెల్‌ను రద్దు చేసేందుకు కుట్ర జరుగుతున్నదని నాగం జనార్దనX రెడ్డి ఆరోపించారు. విలేకరుల సమావేశంలో నగరపంచాయతీ వైస్ చైర్మనX జె.రామచంద్రారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, కాశన్న, సింగిల్ విండో చైర్మనX వెంకటరాములు, పాలమూరు యాదయ్య, లక్ష్మీనారాయణ, తెలకపల్లి యాదయ్య, మణెపు రెడ్డి, నసీర్, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు పావని పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సావిత్రి బాయి జయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి


సావిత్రి బాయి చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, జనవరి3: సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని ఎంజీఎల్ఐ అతిథి గృహ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై సావిత్రి బాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్నా వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే సతిమని సావిత్రి బాయి పూలే ఆధునిక విద్యా ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని కుల వ్యవస్థకు వ్యతిరేఖంగా మహిళాల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్ నాయకులు నర్సింహ్మారావు, యండి ఎక్బాల్, బాలస్వామి, చంద్రశేఖర్ చారి, శేఖర్ రెడ్డి, పస్పుల నర్సింహ్మా, ఆహ్మద్ గోరి, చంద్రశేఖర్ శెట్టి, మురళి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి

బల్మూర్, జనవరి 3: తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో మహానుభావులు, కుల సంఘాల పోరాటంతోనే తెలంగాణ సాధించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు హామీలు కురిపించి వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమౌతున్నారని టీమాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో టీమాస్ మండల అధ్యక్షులు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టీమాస్ లో పార్టీలకు అతీతంగా కమిటీ ఏర్పడి గ్రామాల్లో సమస్యలను గుర్తించాలని ఈ నెల 16 నుంచి 21 వరకు గ్రామా ల్లో ప్రజల సమస్యలను పరిశీలించి 22న కలెక్టరేట్ ముందు సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేయాలని ఆయన కోరారు. టీమాస్ కమిటీ సభ్యులు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, నాయకులు లాల్‌అహమ్మద్, శ్రీనునాయక్, తిర్పతయ్య తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR INORBIT MALL 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR CENTRAL MALL 10.05,1.25,4.20,7.55,10.50
PVR FROUM MALL 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemas AMEERPET 11.30,1.30,7.45,10.45
Cinemas SHAMEERPET 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis KUKATPALLY 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

ASIAN CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown MIYAPUR సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేమి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి
సూపర్ - బాలాపూర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్ 70 - బాలానగర్
శ్రీదేవి 70 - చిలకలగూడ
అంబ - మెహిదీపట్నం

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్ పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్ పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్ పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR 10.40,5.25,8.10,10.50
PVR బంజారాహిల్స్ - 1.50,10.50
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20
Cinemas Ameerpet 11.15,8.00,10.40
Cinemas Shameerpet శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40
ASIAN Cinepride 11.30,2.45,6.30,9.45
ASIAN - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN Radhika కాప్రా - 1.50,4.45,7.45
ASIAN Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
BVK Multiplex 11.00,1.45,7.45,10.00
ASIAN Shah Shahenshah చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణభస్వేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

Cinepride లక్ష్మీకళ - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30
ASIAN Multiplex కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN 10.30,4.40,7.30,10.30
ASIAN Radhika కాప్రా - 10.35,4.35,10.30
ASIAN Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN Shah Shahenshah చింతల్ - 11.30,6.30
PVR 11.00,4.30,11.00
PVR బంజారాహిల్స్ 11.00,7.25
PVR 11.30,5.15,11.00
PVR 1000,1.15,4.30,7.45,11.00
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX 11.00,2.30,6.00,9.30
INOX 10.00,3.10,10.10,
Cinemas Ameerpet అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemas Shameerpet శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis 10.30,1.20,7.30,10.45
TIVOLI - 11.00,4.45,7.40,10.20
Cine Planet 10.35,1.20,7.35,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
11.15,2.15,9.15
Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
BVK Multiplex ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్ చెరు 11.00,2.00,6.00,9.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

రేపటి నుండి
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీదేవి 70 ఎ/సి - ఆర్సీపురం
విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం
ప్రతాప్ 70 - లంగర్‌హౌజ్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట
BR హైటెక్ 70 - మాదాపూర్

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎస్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES RELEASE

'ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి3: వివిధ గ్రామాలలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్గి ఉండాలని అప్పుడే వాటిని ప్రజల వద్దకు తీసుకువెళ్ళేందుకు ఆస్కారం ఉంటుందని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ సూచించారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలమూరు యూనివర్సిటిలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. 26 మందితో 6 గ్రూపులుగా ఏర్పడి సోషియల్ వర్క్ చేయడం అభినందనీయమని వారిని అభినందించారు. కేటాయించిన మండలా లు, నవాబ్‌పేట, అడ్డాకుల, మద్దూర్, దామరగిద్ద, భూత్పూర్, కోయిల్‌కొండల్లో అమలవుతున్న స్వచ్ఛభారతX (సాలీడ్ లిక్విడ్ మేనేజ్‌మెంట్) వేస్టువాటర్ వినియోగం, డ్రైనేజీలతో పాటు చైల్డ్ మ్యారేజెస్, బ్యాల వివాహాలు, మదర్ అండ్ చైల్డ్ రిహాబిటేషనX , (హెల్త్ అండ్ న్యూట్రీషనX) హొక్కులు ఉపాధి హామి పథకంలో వ్యవసాయం, ఇంకుడుగుంతలు, డంపింగ్‌యార్డ్‌లు తదితరవన్ని అమలవుతున్న పథకాలను తెలుసుకోవాలలన్నారు. సమావేశంలో ఇనX చార్జి జాయింట్ కలెక్టర్ కృష్ణాదిత్య, డీఆర్‌డీఓ మల్లేశ్వర్‌రావు, ఐఈసీ నోడల్ అధికారి లక్ష్మినారాయణ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి శంకరాచారి, హార్టికల్చర్ జేడీ సరోజిని, డీఎం అండ్ హెచX ఓ రజిని, రెడ్‌క్రాస్ నటరాజ్ పాల్గొన్నారు.

రేపు జిల్లా గొర్రెల పెంపకందారుల సర్వసభ్య సమావేశం

భగీరథకాలనీ, జనవరి 3: జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియనX లిమిటెడ్ సర్వసభ్య సమావేశం ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ యూనియనX జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య, కార్య నిర్వాహణ అధికారి అబ్దుల్‌రషీద్‌లు బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం రూరల్ పోలీస్‌స్టేషనX ఎదురుగా ఉన్న జిల్లా యూనియనX కార్యాలయంలో సమావేశం ఉంటుందన్నారు. జిల్లాలోని గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో గతేడాది జరిగిన బడ్జెట్ ఖర్చులు మొదలగు అంశాలపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు.

ప్రజా ఉద్యమంతో సమస్యలు
పరిష్కరించుకుందాం


» టీమాస్ నాయకుడు సాగర్

దామరగిద్ద, జనవరి 3 : ప్రజా ఉధ్యమం ద్వారానే సమస్యలు పరిష్కరించుకుందామని టీమాస్ నాయకుడు సాగర్ అన్నారు. బుధవారం దామరగిద్ద లో నిర్వహించిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 2నుంచి 10 వరకు గ్రామాల్లో సర్వే నిర్వహిస్తామని, 22న కలెక్టరేట్ ముట్టడి చేపడుతామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. హామీల్లో ఉన్న ప్రతి సమస్యలను ఉద్యమం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో టీ మాస్ నాయకులు గోపాల్, గజలప్ప, నరేందర్, వెంకటప్ప, రఘుపాల్ పాల్గొన్నారు.

నాన్నా.. నిన్ను చూడాలి..!

- తండ్రిపై నాలుగేళ్ల కొడుకు బెంగ
- పుట్టుకతోనే అనారోగ్యంతో పెరుగుతున్న అస్వస్థత
- మరో అమ్మాయితో వెళ్లిపోయాడని భార్యకు అనుమానం?
- ఒక్కసారి కుమారుడికి కనిపించాలని వేడుకోలు
- తండ్రీ కొడుకుల ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్
- వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గోపాల్‌పై కిడ్నాప్ కేసు

మహబూబ్‌నగర్, జనవరి 3 : నాన్న కనిపించకపోవడంతో నాలుగేళ్ల ఓ బాలుడు బెంగ పెట్టుకున్నాడు. తండ్రిని చూడాలని పదే పదే కోరుతున్నాడు. పుట్టకతోనే అనారోగ్యానికి గురవడంతో ఇప్పుడు మరింత అస్వస్థతకు గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. నారాయణపేట మండలం బండకొండ గ్రామానికి చెందిన గోపాల్, కోయిలకొండ మండలం పార్‌పల్లికి చెందిన శిరీషను 2010లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. ఇందులో పెద్దబ్బాయి వంశీకి నాలుగేళ్లు కాగా, మరో బాబుకు ఏడాది వయస్సుంది. వంశీ అనారోగ్యంతోనే పుట్టాడు. గుండెలో చిన్న రంధ్రాలు ఉండడంతో వైద్యం చేయించుకుంటున్నాడు. ఈ కుటుంబం కొంత కాలంగా జిల్లా కేంద్రానికి వచ్చి, ప్రేమ్‌నగర్‌లో నివాసం ఉంటోంది. గతేడాది నవంబర్ 25 నుంచి గోపాల్ కనిపించకుండా పోయాడు. ఇంట్లో రూ.1.20 లక్షల నగదును తీసుకుని వెళ్లిపోయాడు. అయితే వీర్నపేటకు చెందిన బంధువుల అమ్మాయి ఇతనితో చనువుగా ఉండేదని, అదే సమయంలో ఆ అమ్మాయి కూడా కనిపించకుండాపోయిందని, ఆ అమ్మాయిని తీసుకునే వెళ్లిపోయాడని గోపాల్ భార్య శిరీష చెబుతోంది. అప్పటికే పుస్తె, మెట్టెలు చేయించి ఇంట్లో ఉంచాడని, ఇవెక్కడివని అడిగితే తన స్నేహితుడి చెల్లెలు కోసం చేయించానని, ఆ పెళ్లి రద్దు కావడంతో తన వద్ద భద్రపరచానని చెప్పాడని ఆమె తెలిపింది. పుస్తె, మెట్టెలు, డబ్బు కనిపించకపోవడంతో ఖచ్చితంగా ఆ అమ్మాయిని తీసుకునే వెళ్ళాడని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించింది. అమ్మాయి మిస్ అయినట్లు వీరన్నపేటకు చెందిన అమ్మాయి కుటుంబ సభ్యులు కూడా వన్ టౌన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అమ్మాయిని గోపాల్ తీసుకుపోయాడనే అనుమానంతో గోపాల్‌పై కిడ్నాప్ కేసు నమోదు చేశారు.


సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్

నాన్న కావాలి

పెద్ద కుమారుడు వంశీ తండ్రిపై బెంగ పెట్టుకున్నాడు. తండ్రి, కొడుకు ఇద్దరు ఎంతో ప్రేమగా ఉండేవారని, ఒకరిని విడిచి ఒకరు ఉండేవారు కాదని తల్లి చెబుతోంది. తండ్రి కనిపించకుండా పోవడంతో కొడుకు నాన్న కావాలని, నాన్న ఎప్పుడొస్తాడని అడుగుతున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఊరెళ్లాడని, వస్తాడని మొదట్లో కొన్ని రోజులు నచ్చ చెప్పినా.. మళ్లీ మళ్లీ నాన్న గురించే అడుగుతూ అనారోగ్యం పాలయ్యాడని అంటోంది. ఒక్కసారి ఆయన వచ్చి కొడుకుకు కనిపిస్తే కోలుకుంటాడని కోరుతోంది. ప్రస్తుతం శిరీష హైదరాబాద్‌లో తన తల్లితో ఉంటోంది.

ఆచూకీ కోసం సోషల్ మీడియాలో పోస్ట్

పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఆచూకీ లేదని, సోమవారం కలెక్టర్‌ను కలుస్తానని శిరీష చెబుతోంది. ఎవరికైన తన భర్త తెలిస్తే అనారోగ్యంతో ఉన్న కొడుకుకు ఒక్కసారి కనిపించాలని చెప్పాలని కోరుతోంది. 40 రోజుల కిందట వెళ్లిన భర్త ఆచూకీ ఇప్పటివరకు లభించలేదని అంటుఓంది. ఈ నేపథ్యంలో ఆమె ఒక లెటర్ రాసి భర్త, కొడుకు ఫొటోలు పెట్టి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌ను ఎక్కువ మందికి షేర్ చేయాలని ఆమె ఆ లేఖలో కోరింది. తన భర్తకు ఇదైనా చేరితే ఆయన మనసు కరిగి కొడుకు కోసం వస్తాడేమోనని ఆమె ఆశిస్తోంది. గోపాల్ ఎక్కడున్నా వచ్చి కొడుకుకు కనిపించాలని కోరుకుందాం.

మంత్రులను కలిసిన పేట ఎమ్మెల్యే

నారాయణపేట, జనవరి 3 : రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కేటీఆర్, హరీశ్ రావ్, శ్రీనివాస్‌యాదవ్‌లను బుధవారం సచివాలయంలో మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి కలిసి తన నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. రూ.28.50 కోట్లతో మంజూరైన పేట రోడ్డు విస్తరణకు సంబంధించి నిర్వాసితులకు పరిహారం అందడంలో జాప్యమవుతోందని, వెంటనే నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు వేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన పనుల పురోగతి గురించి ఎమ్మెల్యేతో పాటు చైర్‌పర్సన్ భర్త గందె చంద్రకాంత్ తో మంత్రి అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఆర్అండ్‌బీ రోడ్ల పురోగతి గురించి మంత్రి తుమ్మల ఆరా తీశారు. వచ్చే నెలలో పేటకు వచ్చి రైతు బజార్, మార్కెట్ శాంపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించాల్సిందిగా మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్ రావ్‌ను కోరారు. పేటలో మాంసం మార్కెట్‌కు రూ.25లక్షలు మంజూరు చేయాలని మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా రోడ్డు విస్తరణలో నిర్వాసితులకు పరిహారాన్ని తక్షణమే అందించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శివశంకర్‌ను కలిసి ఎమ్మెల్యే విన్నవించుకున్నారు. దివంగత చిట్టెం నర్సిరెడ్డి స్మారక నారాయణపేట ఎస్ఎల్‌డీసీ ప్రభుత్వ పరం దిశగా ప్రయత్నంలో భాగంగా సచివాలయంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి రంజీవ్ ఆచార్యతో ఎమ్మెల్యే చర్చించారు.


మంత్రులు కేటీఆర్, తుమ్మలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్ఆర్‌రెడ్డి

15లోపు టెండర్లను పూర్తి చేయాలి

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- వీరన్నపేట 2బీహెచ్‌కే కేకు మరో 15 ఎకరాలు ఇవ్వండి..
- ఆర్డీవోను ఆదేశించిన కలెక్టర్
- ఇళ్ల నిర్మాణాలను రిజర్వాయర్ ప్రాజెక్టుల కాంట్రాక్టర్‌లకు అప్పజెప్పండి
- కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, కలెక్టరేట్, జనవరి 3: పట్టణంలో నిర్మిస్తున్న 2బీహెచ్‌కే కే డబుల్‌బెడ్‌రూంలు నిర్మాణాలకు గాను టెండర్లను కాల్‌ఫర్ చేసి ఈనెల 15లోపు పూర్తి చేయాలని హౌజింగ్ నోడల్ ఆఫీసర్ రమణారావును కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి డబుల్‌బెడ్‌రూం, పాలమూరు బైపాస్ రోడ్డు పురోగతిపై సంబంధిత రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ , రూరల్ ప్రాంతాల్లో నిర్మించాల్సిన డబుల్ బెడ్‌రూంల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వీరన్నపేటలో నిర్మించాల్సిన ఇళ్ల టార్గెట్ 660 కాగా 480 గ్రౌండింగ్ అయ్యాయని, మరో 180 ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. అక్కడున్న ప్రభుత్వ భూమి 135 ఎకరాల్లో 15 ఎకరాల భూమిని హౌజింగ్‌కు కేటాయించాలని ఆర్డీవో లక్ష్మినారాయణను ఆదేశించారు. రూరల్‌లో నిర్మించాల్సిన 2 బీహెచ్‌కే కే టార్గెట్ వెయ్యి అని, జమిస్తాపూర్‌లో 400 ఇళ్లకు టెండర్ కాల్‌ఫర్ చేయగా ఎవరూ ముందుకు రావడం లేదని పంచాయతీరాజ్ డీఈ రాజేందర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ పాలమూరు బైపాస్ పురోభివృద్ధిపై అడిగి తెలుసుకున్నారు. రైతులు కాన్వెంట్ ఇవ్వకపోతే ఆవార్డును పాస్ చేయండని సూచించారు.

పనులను ప్రాజెక్టు కాంట్రాక్టర్‌లకు అప్పజెప్పండి..

ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని రూరల్‌లో గాని 2బీహెచ్‌కే కే నిర్మాణాలకు గాను లోకల్ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే కర్వేన, ఉద్దండపూర్ రిజర్వాయర్ల ప్రాజెక్టు నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లకు అప్పజెప్పాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. ఇసుక లేక మున్సిపల్ పనులు ఆగిపోయాయని, ఇసుక సడలింపు ఇవ్వాలని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. బైపాస్ రోడ్డుకు నిధులు ఉన్నప్పటికి పనులు ఎందుకు ప్రారంభించలేదని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. క్రషర్ మిషన్ ఇల్లీగల్‌గా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ వెంటనే క్రషర్ మిషన్ పై నోటీసులిచ్చి సీజ్ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్ర మంలో పంచాయతీ ఎస్ఈ రఘునాయక్, ఆర్డీవో లక్ష్మినారాయణ, ఎమ్మార్వో ప్రభాకర్, హౌజింగ్ నోడల్ ఆఫీసర్ రమణా రావుతో పాటు, పంచాయతీరాజ్ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, చిత్రంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

కేజీబీవీని తనిఖీ చేసిన డీఈఓ



విద్యార్థినితో బోర్డుపై రాయిస్తున్న డీఈఓ సోమిరెడ్డి

నవాబ్‌పేట, జనవరి 3: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి సోమిరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్య అమలు, భోజనం విద్యార్థులకు పాఠ్యాంశాలపై అవగాహన తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కేజీబీవీలను అన్ని మండలాల్లో ఏర్పాటుచేసి బాలికల విద్యాశాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. డీఈఓ వెంట స్థానిక ప్రిన్సిపాల్ ఉన్నారు.

జడ్చర్ల

'మరికల్‌ను మండల కేంద్రం చేయాలి'

నవాబ్‌పేట, జనవరి 3: మండలంలోని మరికల్‌ను ప్రభుత్వం వెంటనే మండల కేంద్రంగా చేయాలని కుల్కచర్ల వైస్ ఎంపీపీ పాండురంగయ్య అన్నారు. బుధవారం మరికల్‌లో గ్రామస్థులు విద్యార్థులతో కలిసి మానవహారం, ర్యాలీ, ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రాంమోహనX శర్మ, కటికేశ్రీను, వెంకటయ్య, కృష్ణాజీ, నరేందర్, సత్యం, నర్సింహులు తదితరులున్నారు.



మరికల్‌లో ధర్నా చేస్తున్న గ్రామస్థులు

సంక్షిప్తంగా..

టీఎస్ ఐపాడ్‌కు హాజరైన రుద్రారం సర్పంచX

నవాబ్‌పేట, జనవరి 3: హైదరాబాద్‌లోని టీఎస్‌ఐపాడ్ శిక్షణ కార్యక్రమానికి బుధవారం రుద్రారం సర్పంచX లక్ష్మి కృష్ణగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో తాను చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం స్వచ్ఛభారతX, అండర్ డ్రైనేజీ, తదితర అంశాలపై సమావేశాల్లో వివరించినట్లు తెలిపారు.

కాకర్లపాడ్‌లో వైద్యాధికారుల పర్యటన

» గ్రామస్థుల నుంచి రక్తనమూనాలు సేకరణ

నవాబ్‌పేట, జనవరి 3: మండలంలోని కాకర్లపాడ్‌లో పీహెచX సీ వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం గ్రామంలో పర్యటించారు. మూడురోజుల క్రితం గ్రామానికి చెందిన ముస్తాఫా అనే యువకుడు డెంగ్యూ వ్యాధితో మరణించడంతో వైద్యాధికారులు అప్రమత్తమై గ్రామంలో పర్యటించి, రక్తనమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విజయలక్ష్మి గ్రామస్థులకు ఆరోగ్యంపై సలహాలు, సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సుధాకర్, నిర్మల, మనోహర్, ఎంపీటీసీ సభ్యురాలు కమలమ్మ, సంతోష్ రెడ్డి, మాధవులు, నరేందర్ తదితరులున్నారు.

11న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

జడ్చర్ల అర్బన్, జనవరి 3: స్వామి వివేకానందుని 155వ జయంతిని పురస్కరించుకుని, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈనెల 11, 12 తేదీల్లో రాజాపూర్ మండలం కల్లేపల్లి గ్రామ పలుగు మీది తండాలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు వాలీబాల్ అకాడమీ నిర్వాహకుడు విద్యాధర్ తెలిపారు. బుధవారం స్థానిక విద్యాధర్ అకాడమీలో వాలీబాల్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు. క్రీడాకారులు ఈనెల 5వ తేదీలోపు రూ.500 చెల్లించి జట్టు వివరాలు రిజిష్టర్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9912911609 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆలయాల అభివృద్ధికి నిధులు

» పరుషవేదీశ్వరస్వామి ఆలయాన్ని పర్యాటక స్థలంగా తీర్చిదిద్దుతా

» వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

» బాదేపల్లి మార్కెట్‌లో ఈ-నామ్ కార్యాలయ భవనం ప్రారంభం



బాదేపల్లి మార్కెట్‌లో ఈ-నామ్ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి



మిడ్జిల్ మండలం వెలుగొమ్ములలో మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జనవరి 3: జడ్చర్ల మండలంలోని మీనాంబర పరుషవేదీశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.50లక్షలు దేవాదాయశాఖ నుంచి మంజూరీ చేయించనున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి తెలిపారు. జడ్చర్ల మండలం ఆల్వాన్‌పల్లి సమీపంలోని మీనాంబరం ఒడ్డుపై ఉన్న పరుషవేదీశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. అనంతరం ఆయన దేవాలయానికి సీసీ రోడ్డుతో పాటు, ఆలయ ఆవరణలో స్నానపు గదుల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరీ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గోపాల్, శివప్రసాద్ పాల్గొన్నారు.

బాదేపల్లి మార్కెట్‌లో ఈ-నామ్ కార్యాలయ భవనం ప్రారంభం : బాదేపల్లి మార్కెట్‌లో ఈ-నామ్ కార్యాలయ భవనాన్ని మంత్రి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శోభాగోవర్దన్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్, జడ్పీటీసీ సభ్యురాలు జయప్రద, వైస్‌చైర్మన్ శ్రీశైలంయాదవ్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్, నాయకులు గోవర్దన్‌రెడ్డి, మురళీ, కోడ్గల్‌యాదయ్య, మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, నాయకులు కాట్రేపల్లిలక్ష్మయ్య, ముటుపూర్‌నాగేశ్వర్, రామకృష్ణారెడ్డి, సీతారాంఝూవర్, సమి, ఆయూబ్, వ్యాపారులు బాలస్వామి, పర్వవేది, ఆలంపల్లిమనోహర్ పాల్గొన్నారు. కాగా, దడవాయిలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని కృష్ణయ్య, సుధాకర్ మంత్రికి వినతిపత్రం అందించారు.

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి

మిడ్జిల్, జనవరి 3: మండలంలోని వెలుగొమ్ముల పురాతన చెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేసేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన అయ్యవారిపల్లి, వెలుగొమ్ముల గ్రామాల్లో పర్యటించి, మాట్లాడారు. వెలుగొమ్ముల నుంచి మిడ్జిల్‌కు వెళ్లేందుకు రోడ్డు మరమ్మతులకు నిధులను మంజూరు చేయించి పనులను నాలుగురోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం పలువురు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీ జితేందర్‌రెడ్డి కుమారుడు మిథున్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్, ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు హైమావతిబాల్‌రెడ్డి, రైతుసమన్వయ మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్త, ఎల్లయ్యయాద్, బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నాయకులు జంగారెడ్డి, నవీన్, బంగారు, కృష్ణయ్య, శ్రీనివాస్‌గౌడ్, నిర్మాల, కృష్ణయ్య, శేఖర్, వెంకట్ సాగర్, సుకుమార్, శ్రీను, సాయులు, నర్సింహ్మారెడ్డి, సురేందర్‌గౌడ్, మల్లేష్, లక్ష్మారెడ్డి, బాలస్వామి, శంకర్‌లతో పాటు తదితరులున్నారు.

ఘనంగా రథోత్సవం

వెలుగొమ్ముల లక్ష్మీచెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవాన్ని ఆలయకమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. కుంభంపోసి పూజల అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు.

అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్ నాయకులు

రాజాపూర్, జనవరి 3: మండల కేంద్రంతో పాటు, కుచ్చర్‌కల్‌లో నిర్వహించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కుచ్చర్‌కల్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్రం నుంచి తన్ని తరిమేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్స్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం కుచ్చర్‌కల్‌లో ఏర్పాటుచేసిన కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌ను ప్రారంభించారు. కుచ్చర్‌కల్‌లో పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ భాగ్యమ్మ, ఏఎంసీ వైస్ చైర్మX శ్రీశైలం యాదవ్, టీఆర్ఎస్ కార్యదర్శి వాల్యానాయక్, ఏఎంసీ మాజీ చైర్మX రమేష్‌రెడ్డి, సాయికృష్ణ, లక్ష్మణ్‌నాయక్, సర్పంచు యాదగిరి, బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, వైస్ ఎంపీపీ లింబునాయక్, సత్తయ్య, డీఈఓ సోమిరెడ్డి, ఎంఈఓ శ్రీనాథ్‌శర్మ, తహసీల్దార్ నర్సింగ్‌రావు, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సుగుణ, మనోహర్ రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కిషX జీ, నందిగామ శ్రీను, నర్సింములు, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

సినిమా సమాచారం

జడ్చర్ల

వెంకటరమణ :	హలో
దేవి :	ఒక్క క్షణం
రాఘవేంద్ర :	2 కంట్రీస్
శ్రీనివాస :	ఎంసీఏ

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

బాలానగర్, జనవరి 3: బాలానగర్ మండల సర్వసభ్య సమావేశం బుధవారం మొక్కుబడిగా కొనసాగింది. కేవలం ఓ గంట మాత్రమే తూతూ మంత్రంగా నడిచింది. ఈ గంట సమయంలోను ఎలాంటి ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చ జరగలేదు. కేవలం పెద్దాయపల్లి ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మయ్య, తిరుమలగిరి సర్పంచX తిరుపతినాయక్, బాలానగర్ సర్పంచX శాంతిబాసురాంనాయక్ సీసీ రోడ్లు, మిషనX భగీరథ, గుంతల పూడ్చివేతపై మాట్లాడారు. నామినేటెడ్ సభ్యులతో కలిపి 20మంది ఎంపీటీసీ సభ్యులకు గాను కేవలం ఎనిమిది మంది మాత్రమే హాజరయ్యారు. సమావేశంలో ఎంపీపీ భాగ్యమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లింబునాయక్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రాంబాయి, ఆయా గ్రామాల సర్పంచX లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అరెస్టులతో మాదిగల ఆకాంక్షను అణచలేరు

» ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్యమాదిగ

జడ్చర్ల అర్బన్, జనవరి 3: అరెస్టులతో మాదిగజాతి ఆకాంక్షను అణచలేరని, మాదిగలు రోడ్డెక్కితే ఆపటం ఎవ్వరితరం కాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్యమాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ సమితి, ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జడ్చర్ల తహసీల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ వర్గీకరణపై ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవటాన్ని నిరసిస్తూ ఈనెల 5న బీజేపీ జిల్లా కార్యాలయాలను ముట్టడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో సమితి మండల అధ్యక్షుడు వినోద్‌మాదిగ, భీంరాజ్, యాదయ్య, ప్రశాంతX గౌడ్, వెంకటేష్, రాజలింగం, శ్రీశైలం, రామస్వామి, ప్రభు, మహేష్, సాయిరాం, జంగయ్య, రాజశేఖర్, శంకర్, కృష్ణ పాల్గొన్నారు.

'సావిత్రిబాయిపూలే ఆశయాలు కొనసాగిద్దాం'

మిడ్జిల్, జనవరి 3: సావిత్రిబాయిపూలే ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా మం డలంలోని అయ్యావారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి లక్ష్మారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మX రమేష్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్, ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు హైమావతిబాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్, ఉపాధ్యాయులు రాంచెంద్రయ్య, వాసంతి, కోట్యా, గోబ్రియహేమలత, జయమణి, అనిత, రమేష్‌కుమార్, ఆర్వీగౌడ్, నవనీత ఉన్నారు.

డీబీఎస్‌యూ ఆధ్వర్యంలో నివాళి..

నవాబ్‌పేటలో : సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా అంబేడ్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి డీబీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఆనంద్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో రాంచందర్, రాజేష్, బక్కబాలయ్య, జంగయ్య పాల్గొన్నారు.

ఘనంగా జయంతి

రాజాపూర్‌లో : మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళ్లు అర్పించారు.

పూలమాలలతో నివాళి

బాలానగర్‌లో : మండల కేంద్రంలో బుధవారం సావిత్రిబాయి 187వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పార్టీల నాయకులతో పాటు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నివాళి అర్పించిన మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్లలో : సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా బాదేపల్లి మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఆమె చిత్రపటానికి మంత్రి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సిగ్నల్‌గడ్డ సమీపంలోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రేణుక, లత, పద్మమ్మ, మాలిక్‌షాకీర్, నిత్యానందం, అశోక్‌యాదవ్, గోప్లాపూర్‌యాదయ్య, బాలవర్దన్‌గౌడ్, ఆనంద్, గోపాల్‌నాయక్, నరసింహయాదవ్, నందకిశోర్, ఎర్ర ఆనంద్, ఎంబీబాలకృష్ణ, నడిమింటి శ్రీనివాసులు, కృష్ణయాదవ్ పాల్గొన్నారు. మండలవనరుల కేంద్రం ఆవరణలో ఉపాధ్యాయ, కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కావలిరమేశ్, భాస్కర్, కృష్ణయ్య, రాజశేఖర్, చాకలిరాజేశ్, రాజు, శివ, విజయ్, వినయ్, రమేశ్, జగదీశ్, పాండు పాల్గొన్నారు. కావేరమ్మపేట చౌరస్తాలో ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ బుక్కవెంకటేశ్, ఈఓ సురేందర్, క్లబ్ అధ్యక్షులు శివకుమార్, నవీన్, రామకృష్ణ, రాకేష్, నాగరాజు, లింగం, ప్రసాద్, మహేందర్, సురేశ్, కృష్ణకుమార్ పాల్గొన్నారు. పాతబజారులో టీమాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంబీ. బాలకృష్ణ, జగన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

భీమా ప్రాజెక్టు ఎడమ కాల్వ పనులను అడ్డుకున్న గ్రామస్థులు

మక్తల్ రూరల్, జనవరి 3: మండలంలోని సంగంబండ గ్రామంలో వెళ్తున్న భీమా ప్రాజెక్టు ఎడమ కాల్వ పనులను బుధవారం గ్రామస్థులు అడ్డుకొని మాట్లాడారు. తమది ముంపు గ్రామంగా ప్రభుత్వం జీఓను జారీచేసినా ఇంత వరకు పరిహారం డబ్బులు ఇవ్వలేదని వెంటనే పరిహారం డబ్బులు, పునరావాస కేంద్రంలో ఇచ్చిన స్థలాలకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు, పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దాంతో కాంట్రాక్టర్లు పనులు చేయకుండా వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. పనులను అడ్డుకున్న వారిలో గ్రామ యువకులు సిద్ధార్థరెడ్డి, సంతోష్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.



మక్తల్

వెంకటరమణ :	ఎంసీఏ
రాఘవేంద్ర :	2కంట్రీస్

మద్దూర్

సత్యనారాయణ :	ఆక్సిజన్

కోస్గి

శ్రీలక్ష్మి :	ఎంసీఏ

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మక్తల్ టౌన్, జనవరి 3: సావిత్రిబాయి పూలే 187వ జయంతి, జాతీయ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అంబేద్కర్, టీవీవీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బాలబాలికలకు, వయోజనులకు విద్యను అందించి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మీనారాయణ, ప్రజా సంఘాల నాయకులు నర్సిములు, దత్తాత్రేయ, హోమప్ప, బండారి వెంకటేష్, బాలకృష్ణ, బండారి శేఖర్, టీవీవీ రాష్ట్ర నాయకుడు మద్దిలేటి, సూర్యచంద్ర, గీత, సవిత, రేణుక, ప్రసన్న, అంజిలమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో మహిళలను సత్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పెన్నులు పంపిణీ

మక్తల్ రూరల్, జనవరి 3: మండలంలోని కర్నె ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ముదిరాజ్ మండల యూత్ అధ్యక్షుడు నర్సింహ సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నర్వ మండలం కల్వాలలో పూలే జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు, స్థానికులు

పూలమాలలతో నివాళి..

నర్వ, జనవరి 3: సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం నర్వ, ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. నర్వ జడ్పీహెచ్ఎస్, కల్వాల పంచాయతీ వద్ద, నాగిరెడ్డిపల్లి పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాలల్లో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు విజయ్‌భాస్కర్‌రెడ్డి, మల్లేష్, ప్రసన్నకుమారి, పావని, బీఈడీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పుణె సంఘటనను నిరసిస్తు దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

మద్దూర్, జనవరి 3: మహారాష్ట్రలోని పుణెలో శాంతియుతంగా ర్యాలీ తీస్తున్న దళితులపై దాడి చేసి ఒకరి మృతికి కారణమైన బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తు దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మద్దూర్‌లో ధర్నా చేశారు. స్థానిక పాత బస్టాండ్ చౌరస్తాలో ధర్నాకు దిగిన కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కేవీపీఎస్, డీబీఎస్‌యూ, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్, కృష్ణ, చిన్నయ్య, కాశప్ప, రవి తదితరులున్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన

మక్తల్ టౌన్, జనవరి 3: మందకృష్ణ మాదిగ చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నంచేసి అరెస్టు చేయడాన్ని నిరసిస్తు బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్ వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు మోకాళ్లపై నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఓంప్రకాష్‌కు వినతిని అందించారు. కార్యక్రమంలో వెంకటయ్య, నగేష్, నారాయణ, అబ్దుల్‌రాజ్, భీమేష్, నర్సింహా, మారుతి, కర్రెం అంజి, భూమారెడ్డి తదితరులున్నారు.

సంక్షిప్తంగా..

నేడు కంటి వైద్య శిబిరం

కోస్గి రూరల్, జనవరి 3: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కోస్గి లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యులు భాస్కర్‌గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరానికి వచ్చేవారు తమ వెంట ఆధార్‌కార్డులు తీసుకురావాలన్నారు.

5న అయ్యప్ప మహాపూజ

మక్తల్ టౌన్, జనవరి 3: ఈనెల 5న పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి 35వ మహాపూజను నిర్వహించనున్నట్లు గురుస్వాములు అశోక్ గౌడ్, అనిల్‌కుమార్‌లు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నర్వ, జనవరి 3: మండలంలోని సీపురం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 90 మంది విద్యార్థులకు నర్వ సర్పంచ్ స్వాతిలక్ష్మీకాంత్ రెడ్డి బుధవారం బ్యాగులు పంపిణీ చేశారు. పాఠశాలలో డ్రమ్స్, రంగులు వేయించారు. అనంతరం వాటర్ ట్యాంకును వారు ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాల్‌రాజ్, సర్పంచ్ కుర్మారెడ్డి, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గోవిందరెడ్డి, రామన్ గౌడ్, రాము, జీహెచ్ఎంలు విజయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రసన్నకుమారి, లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ క్రీడా పోటీలు ప్రారంభం

ఊట్కూర్, జనవరి 3: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీప మైదానంలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభమైయ్యాయి. పోటీలను నాయకులు రాధకృష్ణయ్యగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏబీవీపీ మండల అధ్యక్షుడు భరత్, నాయకులు ఉత్తేజ్, రాము, ఉపాధ్యాయులు జగన్నాథ్‌రావు, నర్సింగప్ప, రవికుమార్, రవూఫ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

మద్దూర్, జనవరి 3: నారాయణపేట వేదసరస్వతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మద్దూర్‌లో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షలో వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన 482మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.11 వేలు, రూ.10 వేలు, రూ.5వేల నగదును అందించనున్నట్లు కళాశాల నిర్వాహకులు విజయ్‌కుమార్, హెచ్ఎం వేణుగోపాల్ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

మద్దూర్, జనవరి 3: మండల కేంద్రానికి చెందిన పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో బుధవారం కాంగ్రెస్‌లో చేరినట్లు ఆ పార్టీ నాయకులు చంద్రశేఖర్, శివరాజ తెలిపారు. మద్దూర్‌కు చెందిన కిష్టప్ప, నర్సప్ప, ఏసప్ప, అంజి, ఎం.రాములు, రామప్ప, సుధాకర్, భీములు తదితరులున్నారు.

కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి: ఎమ్మెల్యే చిట్టెం

ఊట్కూర్, జనవరి 3: తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పులిమామిడిలో రూ.15లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామ పంచాయతీ భవనం, ఊట్కూర్ ఆసుపత్రి ఆవరణలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న లేబర్ గది పనులకు ఆయన భూమి పూజ చేశారు. పులిమామిడి పంచాయతీ భవన ఆవరణలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయానికి నిరంతరం 24గంటల విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణదని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సూర్యప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయసింహారెడ్డి, పులిమామిడి సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు గోవిందప్ప, కృష్ణార్జున్‌రెడ్డి, డాక్టర్ నరేష్‌చంద్ర, ఎంపీహెచ్ఓ హేంలాల్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అరవింద్ కుమార్, మాజీ ఎంపీపీ వెంకట్రామ్‌రెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, భీంరెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్ తదితరులున్నారు.



పులిమామిడి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం

నామమాత్రంగా గ్రామసభ

కోస్గి రూరల్, జనవరి 3: కోస్గి పట్టణంలో నిర్వహించిన గ్రామసభకు అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంతో నామ మాత్రంగా సాగింది. బుధవారం కోస్గి గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ముదిరాజ్ సంఘం నాయకుడు తుడుమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూరగాయల షెడ్లను నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా పట్టణంలో మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సద్గుణ, ఈఓ అనురాధ, సర్పంచ్ నాగులపల్లి శ్రీలతనరేందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

'విద్యాకమిటీలు పాఠశాలలను పర్యవేక్షించాలి'

ఊట్కూర్, జనవరి 3: విద్యాకమిటీలు నిరంతరం పాఠశాలలను పర్యవేక్షించాలని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. బుధవారం ఎంఆర్సీ భవనంలో మండలంలోని వివిధ పాఠశాలల ఎస్ఎంసీ కమిటీలకు పాఠశాలల అభివృద్ధిపై ఏర్పాటుచేసిన శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేయాలని అన్నారు. ఆర్పీలు నాగంశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలు విద్యా కమిటీల హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శివకుమార్, లక్ష్మారెడ్డి, మల్లికార్జున్, యాదయ్య శెట్టి, గాయత్రి సురేష్, జగన్నాథ్‌రావు, ఫజల్, విద్యా కమిటీ చైర్మన్లు బాలరాజ్, మహిబూబ్ అలీ, రాములు, శ్రీను, శంకర్, రఘువీర్, భీమయ్య, కర్మయ్య, జహీరాబీ, అంజప్ప, సీఆర్పీ రాజశేఖర్, వైస్ చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అన్ని గ్రామాల్లో కందులను కొంటాం'

నర్వ, జనవరి 3: సొసైటీ సభ్యుల తీర్మానం, నిబంధనల మేరకు అన్ని గ్రామాల్లో లారీ నిలబెట్టి కందులను కొంటాం.. రైతులు సహకరించాలని సింగిల్‌విండో చైర్మన్ లింగారెడ్డి అన్నారు. బుధవారం విండో వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి ఇక్కడ జరుగుతున్న చిన్నపాటి పొరపాట్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం తగదన్నారు. రైతుల కోసం కొనుగోలు కేంద్రాలను గ్రామగ్రామాన లారీలను ఏర్పాటు చేసి అక్కడే రైతుల ముందు తూకాలు చేసుకొని ధాన్యాన్ని జిల్లా కేంద్రానికి తరలిస్తామన్నారు. సమావేశంలో డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి, వెంకటయ్య, ధనుంజయరెడ్డిలు ఉన్నారు.

'భూ రికార్డుల ప్రక్షాళనను వినియోగించుకోండి'

మాగనూర్, జనవరి 3: మండలంలోని కొల్పూర్, ఉజ్జలి గ్రామాల్లో తహసీల్దార్ వెంకటేశ్వర్‌గుప్తా ఆధవర్యంలో రెవెన్యూ సిబ్బంది భూరికార్డుల ప్రక్షాళన సర్వేను నిర్వహించారు. మొదటి సర్వేలో భూరికార్డులు తనిఖీ చేసుకోని వారు ఈ సర్వేలో చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు. సర్వేలో డీటీ శ్రీనివాస్‌రెడ్డి, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

నారాయణపేట



ఎస్‌ఎల్‌డీసీ ప్రిన్సిపాల్‌కు సన్మానం

నారాయణపేట రూరల్, జనవరి 3 : పేటలోని ఎస్‌ఎల్‌డీసీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యభా స్కరరెడ్డిని బుధవారం పీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డి పార్ట్‌మెంట్ అధికారి బాల్‌రాజ్, ఎంవీఎస్ పీడీ డేవిడ్, మాజీ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డితో పాటు ఎస్‌ఎల్‌డీసీ అ ధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

టాలెంట్ టెస్ట్ విజయవంతం

నారాయణపేట, జనవరి 3 : పసిడి తెలంగాణ మాస పత్రిక ఆధ్వర్యంలో స్థానిక వేద సరస్వతి జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఎస్సెస్సీ టాలెంట్ టెస్ట్‌కు 2,263 విద్యార్థులు హాజరయ్యారు. ప్రశ్నా పత్రాలను ఎంఈఓ రాములు, మాస పత్రిక ఎడిటర్ నరేష్‌కుమార్, ప్రిన్సిపాల్ శేషమ్మలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవిత, రాజుసరాఫ్, సురేందర్‌నాథ్, మురళీధర్, గోపాల్‌రెడ్డి, మొగులప్ప, విజయ్‌కుమార్, శివకృష్ణ, అంజప్ప, పురుషోత్తం, పృథ్విరాజ్, రాంనారాయణ, హరీశ్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

నారాయణపేట, జనవరి 3 : మున్సిపాలిటీ 16వ వార్డు పరిధిలోని జంగడిగడ్డ ప్రాంతంలో రూ.2లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పుర కమిషనర్ సురేష్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అమీరుద్దీన్, ఏఈ మహేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి : బీజేపీ

నారాయణపేట రూరల్, జనవరి 3 : మండలంలోని బోయిన్‌పల్లి తండా అంగన్‌వాడీ కేంద్రంలో చోటు చేసుకుంటున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవినాయక్, శంకర్‌నాయక్, చందర్‌నాయక్, రాజునాయక్ బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

పశువులకు గాలికుంటు టీకాలు

నారాయణపేట రూరల్, జనవరి 3 : మండలంలోని కొల్లంపల్లి, అయ్యవారిపల్లి, అంత్వార్ గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఆయా గ్రామాల్లోని 998 తెల్లజాతి, 428 నల్లజాతి పశువులకు టీకాలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో పశువైద్యాధికారి శ్రీనివాస్, రాధిక, భీంరెడ్డి, సురేందర్, నర్సిములు, గోపాలమిత్ర సతీష్‌రెడ్డి, బీక్యానాయక్ ఉన్నారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

ధన్వాడ, జనవరి 3 : గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకునేందుకు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడుగుంతను నిర్మించుకోవాలని సర్పంచ్ ఇందిరమ్మ కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. రూ.40లక్షలతో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, శ్మాశానాలను నిర్మించామన్నారు. అభివృద్ధి పనుల సమాచారాన్ని తనకు ముందుగానే తెలియ జేయాలన్నారు. గ్రామసభలో డీటీ గాయత్రి, కార్యదర్శి భారతి, వీఆర్వో రేవతి, హెల్త్ సీఏ అశోక్‌రాజ్, వార్డు సభ్యులు నాగరాజు, బాలకిష్టమ్మ, చిన్న మల్లప్ప, అంజనేయులు, మణెమ్మ, అధికారులు వెంకట కమల, నవ్యభారతి, శ్రీనివాస్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం'

దామరగిద్ద, జనవరి 3 : రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు భవిష్యత్ ఉందని, కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం చేకూరుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో పోయే వారి గురించి ఉన్నవారు ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ నుంచి పోయేవారు పోతుంటారు వచ్చేవారు వస్తుంటారన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ శరణ్‌నాయక్, నాయకులు ఆశప్ప, ఓంప్రకాష్, రాంరెడ్డి, ప్రకాష్, నర్సిములు, వడ్డె భీమప్ప, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా..
అందని వేతనాలు

» ఆర్థిక ఇబ్బందులతో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది సతమతం
» మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకోలు

నారాయణపేట, జనవరి 3 : స్థానిక మున్సిపాలిటీలో నాల్గు నెలలుగా వేతనాలు లేక ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ఏడాది కూడా వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నా మున్సిపాల్ అధికార యంత్రాంగం వేతనాలు చెల్లించకపోవడంపై కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలే మున్సిపాలిటీలో ముఖ్యమైన అధికారుల పోస్టులు ఖాళీగా ఉండడంతో పనిభారం అధికమైందని, అన్నీ తామై పనులు చేస్తూ నెట్టు కొస్తున్నామని పలువురు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శక్తికి మించి పనిచేస్తూ అన్నీ విభాగాల్లో ఇటు కార్యాలయానికి సంబంధించి అటు వీధుల్లో పారిశుధ్యానికి సంబంధించిన సేవల్లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది కానవస్తూ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఐతే గత సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన వేతనాలు చెల్లించాల్సి ఉంది. 107 మందికి సంబంధించి ఒక నెల వేతనం రూ.7.50 లక్షలు అవుతుంది. నాలుగు నెలలకు మొత్తం రూ.30 లక్షల వరకు వేతనాలు బకాయి పడ్డాయి. వేతనాలు నెలనెలా అందకపోవడంతో సిబ్బంది ఆర్థిక ఇబ్బందులతో అనేక అగచాట్లకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలక అధికార యంత్రాంగం తక్షణమే వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పట్టణంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది కోరుతున్నారు.



నారాయణపేట మున్సిపల్ కార్యాలయం

ఈనెల 8లోపు మూన్నెళ్ల వేతనాలు చెల్లిస్తాం..



సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు మూడు నెలలకు సంబంధించిన వేతనాలను ఈనెల 8లోపు చెల్లిస్తాం. ఇప్పటికే వేతనాలకు సంబంధించిన బిల్లులు, అటెండెన్స్‌పై సంతకాలు చేసి సిద్ధంగా ఉంచాం. ఎల్‌ఓసీ వచ్చిన వెంటనే చెల్లిస్తాం. వేతనాలు చెల్లించేందుకు ఆరు నెలలకు సంబంధించిన సిబ్బంది ఈపీఎఫ్‌ను అప్‌డేట్ చేసేదానిపై దృష్టి సారించడంతో వేతనాలు చెల్లించడంలో జాప్యమైంది.

• సురేష్, కమిషనర్, నారాయణపేట మున్సిపాలిటీ

బేకరీని సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్

నారాయణపేట, జనవరి 3 : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందు లైసెన్స్ లేకుండా ఉన్న ఓ బేకరీని మున్సిపల్ కమిషనర్ సురేష్ సీజ్ చేశారు. అనుమతి లేకపోవడంతో పాటు లోపించిన పారిశుధ్యం మధ్య తయారు చేస్తున్న వస్తువులను పట్టుకొని సంబంధిత బేకరీని సీజ్ చేసినట్లు కమిషనర్ తెలిపారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో భాగంగా బేకరీని సందర్శించగా వస్తువులు తయారు చేసే గదిలో అపరిశుభ్రత నెలకొందని, దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి తప్పుగా భావించి ట్రేడ్ లైసెన్స్ పొందడంతో పాటు పారిశుధ్య సేవలను చక్కదిద్దుతామని సంబంధిత యజమానుల వద్ద నుంచి హామీ పత్రాన్ని పొంది జరిమాన కట్టి ఆ తర్వాత బేకరీని తెరవాలని సూచించామని కమిషనర్ పేర్కొన్నారు. దాడుల్లో శానిటరీ ఇన్ స్పెక్టర్లు చెన్నకేశవులు, శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.



బేకరీ షటర్ వేయించి సీజ్ చేస్తున్న పుర కమిషనర్ సురేష్

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	హలో
మహేశ్వరి	2 కంట్రీస్
బాబా 70 ఎంఎం	ఎంసీఏ
బాబా 35 ఎంఎం	కుటుంబ కథా చిత్రమ్

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	10	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	40
పాలకూర	40	బీన్స్	40
క్యాబేజీ	40	క్యారెట్	40
వంకాయ	30	చౌళకాయ	60

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

» పేటలో ఘనంగా మహా పడిపూజ

నారాయణపేట, జనవరి 3 : పట్టణంలో అయ్యప్ప స్వామి 26వ మహాపూజను బుధవారం వైభవపేతంగా నిర్వహించారు. అయ్యప్ప గురుస్వాములు అప్పి, గట్టు విజయ్, కాశర్ల భీమయ్య, జంగిటి వెంకటేష్ తదితరుల ఆధ్వర్యంలో స్థానిక బసవేశ్వర దేవాలయం వద్ద వేద మంత్రోశ్చారణల మధ్య మహాపూజ అంగరంగ వైభవంగా చేపట్టారు. అంతకుముందు స్థానిక బారంబావి శివాలయం నుంచి కలశం ఊరేగింపు పురవీధుల గుండా నిర్వహించి బసవేశ్వర దేవాలయానికి చేరుకుంది. ఊరేగింపులో అయ్యప్ప స్వాములు స్వామియే శరణమయ్యప్ప అంటూ గులాల్ చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ర్యాలీగా వచ్చారు. అనంతరం భజన సంకీర్తనల మధ్య స్వామివారి పంచామృత అభిషేకం, మహా పూజలు కొనసాగాయి. దీంతో ఆ ప్రాంతం అయ్యప్ప స్వాముల భజన, సంకీర్తనలతో మార్మోగింది. అనంతరం 18వ పాదం గురుస్వాములను సన్మానించి భక్తులకు అన్నదానం చేపట్టారు.



మహా పడిపూజ చేస్తున్న గురుస్వాములు



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు

పేట కౌన్సిలర్ల ఫోన్ నెంబర్లు

వార్డు	పేరు	ఫోన్ నెంబర్
3	జి.అనసూయ (చైర్ పర్సన్)	9704112692
12	నందునామాజీ (వైస్ చైర్మన్)	9347310898
1	శివరాజ్	9618875484
2	కె.నారాయణమ్మ	9441076341
4	జి.విజయలక్ష్మి	9397848525
5	తరుణ్‌బేగం	9032100428
6	వినోద్‌కుమార్	9491491941
7	లక్ష్మి	7386900161
8	మారుతి	8019893588
9	రాఘవేంద్రగౌడ్	9440981700
10	భారతమ్మ	8886561024
11	గౌతమి	9633443305
13	సుజాత	9440932939
14	జ్యోతి	9440994164
15	కమల	9440662119
16	అమీరుద్దీన్	9440890416
17	నర్సమ్మ	9985646726
18	తఖీచాంద్	9985788786
19	అక్క మహాదేవి	9441016257
20	కొంగరి జ్యోతి	9985764814
21	మహ్మద్ తఖీ	9642253107
22	రామలక్ష్మమ్మ	9440291007
23	రమేష్‌కుమార్	9849587874

అంగన్ వాడీ కేంద్రం తనిఖీ

దామరగిద్ద, జనవరి 3 : మండలంలోని వత్తుగుండ్ల పంచాయతీ ఆమ్లెట్ గ్రామమైన సార్లగడ్డ తండాలో గల అంగన్ వాడీ కేంద్రాన్ని బుధవారం డివిజన్ పర్యవేక్షణ అధికారి రవిశంకర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, రికార్డుల నిర్వహణ, పౌష్టిక ఆహారం తదితర అంశాలను పరిశీలించి టీచర్లను అడిగి తెలుసుకున్నారు.



అన్నదాత అష్టకష్టాలు

- హాకా కొనుగోలు కేంద్రంలో కంది విక్రయానికి తప్పని తిప్పలు
- టోకెన్ల జారీని ఎత్తేసిన అధికారులు
- నేరుగానే కొనుగోళ్లకు చర్యలు

నారాయణపేట, జనవరి 3 : స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హాకా కొనుగోలు కేంద్రంలో కందిని విక్రయించేందుకు అన్నదాతలు అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు. పరిసర గ్రామాల నుంచి ట్రాక్టర్లు, ఆటోల ద్వారా కందిని విక్రయించేందుకు గోదాం వద్దకు తీసుకువస్తున్నారు. వాహనాల నుంచి కంది బస్తాలను రైతులే హమాలీల అవతారమెత్తి కేంద్రంలోకి తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. హమాలీలు కాటాలు చేస్తూ బస్తాలను కుడుతున్నారు. గోదాంలో కొనుగోలు ధాన్యం బస్తాలు నిండుకుపోవడంతో వాటిని జిల్లా కేంద్రానికి తరలించేందుకు గాను హాకా ఇన్ చార్జి మూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, డైరెక్టర్ రాంగోపాల్‌లు ఫోన్లో మాట్లాడి ఐదు లారీలను పంపించాలని ఉన్నతాధికారులను కోరారు. కాటాలను ఐదుకు పెంచడంతో పాటు టోకెన్ల జారీకి రైతు సంఘాల సూచనలతో అధికారులు స్వస్తి పలికి నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. కిందిస్థాయి కూలీలు చేతివాటం ప్రదర్శిస్తుండడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.



రైతులతో కిక్కిరిసిన నారాయణపేట మార్కెట్ యార్డులోని కంది కొనుగోలు కేంద్రం

ధాన్యం క్రయవిక్రయాల జోరు..

పేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం కందులు, వరి విక్రయించేందుకు పరిసర గ్రామాల రైతులు భారీగా తరలివచ్చారు. కందులు 1,096 క్వింటాళ్లు విక్రయానికి రాగా క్వింటాలుకు గరిష్ఠ ధర రూ.4,826, కనిష్ఠ ధర రూ.3,640, వరి హంస 3 క్వింటాళ్లు విక్రయానికి రాగా గరిష్ఠం రూ.1,886, కనిష్ఠం రూ.1,591, వరి సోనా 45 క్వింటాళ్లు విక్రయానికి రాగా గరిష్ఠ ధర రూ.2,221, కనిష్ఠ ధర రూ.2,216గా పలికింది.

ధన్వాడ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9000101469
ఎంపీడీఓ	8008901054
ఈఓపీఆర్డీ	8008366944
ఈజీఎస్ ఏపీఓ	7095503884
పంచాయతీ రాజ్ ఏఈ	9441278959
పశు వైద్యఅధికారి	9676135476
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660182
ట్రాన్స్‌కో ఏఈ	9440813466
ఎంఈఓ	9885583716
ఏపీఎం	8790990519
వైద్యఅధికారి	9966699774

పేట మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	8008901066
తహసీల్దార్	9000101464
పోలీస్ ఎస్ఐ	9440900899
ఎక్సైజ్ ఎస్ఐ	9440564414
అగ్రికల్చర్ ఏఓ	7288894337
ట్రాన్స్‌కో ఏఈ	9440813468
ఇరిగేషన్ ఏఈ	7093604062
పంచాయతీరాజ్ ఏఈ	9642511224
విద్యాధికారి	9985637725
ఈజీఎస్ ఏపీఓ	7095504645
ఐకేపీ ఏపీఎం	8790990556
కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్	8297084472
ఐసీడీఎస్ సీడీపీఓ	9491051733
వెటర్నరీ డాక్టర్	7702771497

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి





ధన్వాడ మండలం గోటూర్, పేట మండలం చిన్నజట్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు



దామరగిద్దలో మాట్లాడుతున్న రఘుపాల్

ధన్వాడ, జనవరి 3 : ప్రముఖ సంఘ సంస్కర్త, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 187వ జయంతిని మాల మహానాడు సారథ్యంలో బుధవారం మండలంలోని గోటూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు, టీఆర్ఎస్ నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బదిగేరి శ్రీనివాసులు, నారాయణరెడ్డి, రాంకిషన్ గౌడ్, రాజ్‌కుమార్, రాజేష్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు. ధన్వాడ కేజీబీవీలో పలువురు నాయకులు, అధికారులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హాజమ్మ, రాంచంద్రయ్య, గంగమ్మ, చంద్రయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళులు

నారాయణపేట రూరల్, జనవరి 3 : మండలంలోని చిన్నజట్రం ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బిందురాణి, ఉపాధ్యాయులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

దామరగిద్దలో జయంతి వేడుకలు

దామరగిద్ద, జనవరి 3 : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు గడిమున్కన్ పల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. టీమాస్ రాష్ట్ర కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో యూటీఎఫ్ నాయకులు క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో రఘుపాల్, వెంకట్రాంరెడ్డి, రాములు, నారాయణరెడ్డి, మహేష్, శ్రీకాంత్, తిరుపతయ్య, వెంకట్‌నాయక్, మధు, బాలాజీ, మహిపాల్ రెడ్డి, నాగేందర్, ఊసెనప్ప, మంగ, రాధిక, సరిత, జ్యోతి, ఉమారాణి, శకుంతల, పద్మజ పాల్గొన్నారు.

'చట్టాలపై అవగాహన పెంచుకోవాలి'

ధన్వాడ, జనవరి 3 : బాల బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఏజీపీ సతీష్‌గౌడ్ కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాలుకా న్యాయ విచారణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే నాలుగు నెలల జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమాన విధిస్తారని హెచ్చరించారు. లీగల్ అథారిటీ సెల్ సభ్యురాలు హాజమ్మ మాట్లాడుతూ యువకులు ప్రేమ వ్యవహారాలు, మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కొంతమంది బాలికలను ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని సెక్స్ వర్కర్ గృహాలకు తరలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం హాజమ్మను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వరలక్ష్మి, భీంరెడ్డి, నర్సింహరెడ్డి, రాఘవేందర్‌రావు, చంద్రయ్య పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న ఏజీపీ సతీష్‌గౌడ్

కందుల విక్రయానికి పోటెత్తిన వాహనాలు



ధన్వాడ సింగిల్ విండోకు కందులతో వచ్చిన వాహనాలు

ధన్వాడ, జనవరి 3 : స్థానిక సింగిల్ విండో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కందులు విక్రయించడానికి బుధవారం రైతులు పోటెత్తాయి. పేట, దామరగిద్ద, ఊట్కూర్, ధన్వాడ, మరికల్ మండలాల నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు బారులు తీరాయి. హమాలీల కొరత ఉండడంతో విండో అధికారులు కొనుగోలు కోసం గ్రామాల వారిగా రైతులకు టోకెన్లు ఇచ్చారు. ధన్వాడ సింగిల్ విండోలో ఇంత వరకు రూ.4కోట్ల విలువ చేసే వెయ్యి టన్నులకు పైగా కందులను కొనుగోలు చేసినట్లు తెలిసింది.

సంక్షిప్త వార్తలు

రేపు కాశీ విశ్వనాథుడి కల్యాణం

ధన్వాడ, జనవరి 3 : స్థానిక కుర్మన్ పల్లి బావి శివాలయంలో శుక్రవారం ఉదయం కాశీవిశ్వనాథ స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు శివభక్త బృందం సభ్యులు వల్కె తిరుపతమ్మ వల్కె ఆనంద్‌లు బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

కొండాపూర్‌కు నేడు గోరటి రాక

ధన్వాడ, జనవరి 3 : ప్రముఖ వాగ్గేయకారుడు గోరటి వెంకన్న, డీఈఓ సోమిరెడ్డి గురువారం ఉదయం మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలకు రానున్నారని హెచ్ఎం లక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి పదవీ విరమణ సభలో వారు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

ధన్వాడ, జనవరి 3 : స్థానిక బీసీ కాలనీలో బీజేపీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్ నివాసంలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో వేణుగోపాల్, అయ్యప్ప, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, భీమన్న గౌడ్, శివారెడ్డి, చంటి, కరుణాకర్, రాంచంద్రయ్య, ఉదయభాను, అరుణశ్రీ, మల్లయ్య, వల్లప్ప, విజయ్ కుమార్, ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

7న టీమాస్ కార్యవర్గం ఎన్నిక

ధన్వాడ, జనవరి 3 : స్థానికంగా ఈనెల 7న టీ మాస్ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఎం.సాయిబాబా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హాజమ్మ, వెంకట్రాంరెడ్డిల సమక్షంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి టీ మాస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మరికల్, జనవరి 3 : మండల కేంద్రంలోని పాత కుర్వగేరిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ శశికళ, సర్పంచ్ లక్ష్మీరామస్వామిలు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, డైరెక్టర్ తిరుపతయ్య, బుచ్చప్ప, రాములు, ముకుందారెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

మరికల్, జనవరి 3 : స్థానిక కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం ఎంపీపీ శశికళ ఏకరూప దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విని గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీరామస్వామి, వెంకట్రాంరెడ్డి, బుచ్చప్ప, జగదీశ్వర్, తిరుపతయ్య తదితరులున్నారు.

నరేష్‌గౌడ్ ఎన్నికపై హర్షం

దామరగిద్ద, జనవరి 3 : బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని కాన్ కుర్తికి చెందిన నరేష్‌గౌడ్ ఎన్నికవడంపై ఆ సంఘం నాయకులు శివకుమార్, శ్రావణ్‌కుమార్, నర్సయ్యగౌడ్, శశికాంత్ లు బుధవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా మంగళవారం ఎన్నిక ధ్రువపత్రాన్ని అందుకున్నానని, తనపై బాధ్యతలు ఉంచి ఎన్నికకు సహకరించిన వారందరికీ మరో ప్రకటనలో నరేష్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

కర్వెనలో చెక్కుల పంపిణీ

భూత్పూర్, జనవరి 3: స్వచ్ఛభారత్ లో భాగంగా మరుగుదొడ్డి నిర్మాణాన్ని చేపట్టిన లబ్ధిదారులకు బుధవారం మండలంలోని కర్వెన గ్రామానికి చెందిన సర్పంచ్ గడ్డం సునితారెడ్డి చెక్కులను అందించారు. 60 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కుల ను అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యజాజ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మార్కెట్‌లో తగ్గిన ఉల్లి ధర

దేవరకద్ర, జనవరి 3: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉల్లిధర తగ్గింది. బుధవారం నిర్వహించిన మార్కెట్‌లో రైతులు తీసుకొచ్చిన ఉల్లికి గరిష్టంగా రూ.3300, కనీష్టంగా రూ. 2200 పలికింది. దేవరకద్ర, చిన్నచింతకుంట, ధన్వాడ, మరికల్ గ్రామాలకు చెందిన రైతులు బుధవారం దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు విక్రయించేందుకు తీసుకొచ్చారు. మార్కెట్‌కు 15 క్వింటాళ్ల ఉల్లి వచ్చినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

'మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలి'

దేవరకద్ర, జనవరి 3: గ్రామాల్లో మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ భాగ్యలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు. బుధవారం మండలంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ తమ గ్రామాల్లో మరుగుదొడ్ల పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ భారతి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూత్పూర్, జనవరి 3: మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేసినందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి వెంటనే విడుదల చేయాలని, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మండి అంజి మాట్లాడుతూ మందకృష్ణను ప్రభుత్వం కావాలనే అరెస్టు చేసిందని, ఏబీసీడీలుగా విభజన చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.

విస్తృతంగా స్వచ్ఛసర్వేక్షణ్

జడ్చర్ల, జనవరి 3 : బాదేపల్లి నగర పంచాయతీ పరిధిలో విస్తృతంగా స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా కాలనీలలో, రోడ్డుప్రక్కన చెత్తపారవేస్తున్న ప్రాంతాలలో నగరపంచాయతీ సిబ్బంది వినూత్న పద్దతిని పాటిస్తున్నారు. ఆయా స్థలాలలో వేసిన చెత్తను ఎత్తివేడయంతో పాటు అక్కడే ముగ్గును వేసి స్వచ్ఛసర్వేక్షన్ అని రాస్తున్నారు. దీంతో ముగ్గు వేసిన స్థలంలో చెత్తవేయరనే సెంటిమెంట్‌ను పాటిస్తున్నారు. నేతాజీచౌరస్తా వద్ద చెత్తడబ్బాలను ఏర్పాటు చేశారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

చిన్నచింతకుంట, జనవరి 3: దేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాల, దమగ్నాపూర్, వడ్డేమాన్ జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను సహచర ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. కస్తూర్బా పాఠశాలలో విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ క్రాంతి, ఇన్ చార్జి ఎంపీడీవో రాఘవ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవీందర్, మం డలాధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి జయంతి, టీపీఆర్టీయూ అసోసియేషన్ అధ్యక్షుడు బషీర్, భాస్కరాచారి, ఉపాధ్యాయులు సునిత, సత్యలక్ష్మి, మంజుల, సునిత, రంజిత్ పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ఎంఈఓ తదితరులు

మహిళా ఉపాధ్యాయినులకు సన్మానం

అడ్డాకుల, జనవరి 3: సామాజిక వేత్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో అడ్డాకుల, మూసాపేట మండలాలకు చెందిన మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. సావిత్రిబాయిపూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా ఉపాధ్యాయినులు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంఈఓలు నాగయ్య, రాజేశ్వర్‌రెడ్డిలు కోరారు. కార్యక్రమంలో 20 మందికి పైగా మహిళా ఉపాద్యాయులను శాలువా పూలమాలలతో సన్మానించారు. అంతుకుముందు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



సీసీకుంట కస్తూర్బాలో సావిత్రీభాయి జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి...


భూత్పూర్, జనవరి 3: దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయిపూలే చరిత్రలో నిలిచి పోయారని పలువురు నాయకులు అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని భూత్పూర్ చౌరస్తాలో స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బోరింగ్ నర్సింహులు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా పని చేసి స్త్రీలకు ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ కమిటీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గడ్డం స్వామి, ఉపాధ్యక్షులు గడ్డం యాదయ్య, శ్రీను, ఆర్గనైజర్ సెక్రటరీ బాబు, చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్, రాములు, ఆంజనేయులు, వెంకటయ్య, అబ్బాస్, యాదయ్య, శ్రీశైలం, రవికుమార్, మున్నయ్య, రామాంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

మండలాల్లో కొనసాగుతున్న గ్రామ సభలు

చిన్నచింతకుంట, జనవరి 3: మండలంలో రెండవ విడత భూ ప్రక్షాళన గ్రామసభలు కొనసాగుతున్నాయి. తహసీల్దార్ కిషన్ నాయక్ నేతృత్వంలో దమగ్నాపూర్, చిన్నచింతకుంట, అమ్మాపూర్, కురుమూర్తి తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో పకడ్బందీగా భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో రెండవ విడత భూ ప్రక్షాళన గ్రామసభలు నిర్వీర్యామంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీటీ సునీల్ కుమార్, ఆర్ఐలు తిరుపతయ్య, జలీల్, వీఆర్ఓలు, సర్పంచ్ లు, అధికారులు పాల్గొన్నారు.

బలీదుపల్లిలో రెండవ విడత సర్వే ...

అడ్డాకుల, జనవరి 3: మండలంలోని బలీదుపల్లి గ్రామంలో భూ సమగ్ర సర్వే రెండవ విడత కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. స్థానిక రైతులతో సమావేశమై రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పెద్దమందడి ఎంపీపీ దయాకర్‌తో పాటు గ్రామానికి చెందిన రైతులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



డోకూర్ గ్రామసభలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ సిరాజుద్దీన్

డోకూర్‌లో పాల్గొన్న డీటీ...

దేవరకద్ర, జనవరి 3: మండలంలోని డోకూర్ గ్రామంలో రెండవ విడుత భూ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ గ్రామంలోని రైతుల యొక్క భూ సమస్యలుంటే పరిష్కరించుకోవాలని తెలిపారు. అదే విధంగా తప్పొప్పులు ఏవైన ఉంటే సరి చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ ప్రక్షాళన సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

సీసీకుంట మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	-9000101476
ఎంపీడీఓ	- 8008901051
ఈఓ పీఆర్‌డీ	-8008366833
మెడికల్ ఆఫీసర్	-9494017618
ఎంఈఓ	- 7702775334
వీఏఎస్	-7702771368
ఏఓ	-7288894322
ఏఈఆర్‌డబ్ల్యూఎస్	9440588033
ఏఈ పీఆర్	-9515384477
ఏఈ ఎలక్ట్రిసిటీ	-9440813446
ఎస్ఐ	- 9490619618
ఏపీఎం(ఐకేపీ)	- 8790990647
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9603699379
ఎంసీఓ	- 9441627173
ఏపీఓ(ఈజీఎస్)	- 7095505265
వార్డన్ బీసీ హాస్టల్	9494269391
వార్డన్ ఎస్‌సీ హాస్టల్	9908532492
ఎస్ఓ(కేసీబీవీ)	- 8985728607

సినిమా గైడ్



రాఘవేంద్ర : ఎంసీఏ

కూరగాయల ధరలు



పచ్చిమిర్చి	40	కాకరకాయ	60
టమాట	08	చౌవులకాయ	60
వంకాయ	40	ఆలుగడ్డ	30
క్యారట్	80	ఉల్లిగడ్డ	50
బెండకాయ	40	క్యాప్సికమ్	60
బీరకాయ	60	దొండకాయ	40

ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ

అడ్డాకుల/మూసాపేట, జనవరి 3: అడ్డాకుల మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బుధవారం రాష్ట్రీయ మాధ్యమిక అభియాన్ పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అడ్డాకుల, మూసాపేట మండలాలకు చెందిన కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పొందారు. అడ్డాకుల ఎంఈఓ నాగయ్య, మూసాపేట ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. శిక్షకులు ఫయాజుద్దీన్ , రాణిమాలినీదేవి, శ్రీనివాసులు, ఎస్ఎండీసీ కమిటీ లక్ష్యాలు, కమిటీ నిర్మాణం, బాధ్యతలు నిధుల గురించి సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు, కస్తూర్బాగాంధీ ప్రత్యేకాధికారిని తదితరులు పాల్గొన్నారు.